www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 322 శనివారం, ఆగష్టు 02, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
98663330400

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు
# షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




న్యూఢిల్లీ,ఆగస్టు 01 జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...



## స్వతంత్ర సంగ్రామ కాలంలో
# పత్రికలు కృషి గొప్పది



- కానీ నేడు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న వింత పోకడలు
- నిబద్ధత కలిగిన జర్నలిస్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించాలి
- నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉంది
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవం

హైదరాబాద్, ఆగస్ట్ 01: స్వతంత్ర సంగ్రామ కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపి అంద రినీ ఒక వేదికపైకి తేవడంలో పత్రికలు అపారమైన కృషి చేశాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు కొన్ని వింత పోకడలు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నవ తెలంగాణ దినపత్రిక 10 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి స్ఫూర్తినిచ్చే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని, అలాంటి కోవలో నవ తెలంగాణ ఒకటని ఈ సందర్భంగా అభినందించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని పత్రికలు ప్రజల పక్షాన నిలబడి చైతన్యం చేయడంలో విశేష కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాయన్నారు ఆనాటి సాయుధ రైతాంగ పోరా టంతో పాటు బాల్య వివాహాలు, కులాల మధ్య అంతరాలు, జోగినీ వ్యవస్థ, వంటి సమాజంలోని అనేక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేశాయన్నారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడిచే పత్రికల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇప్పుడు పాత్రికేయ రంగంలో కొన్ని వింత పోకడలు వచ్చాయని, తమ సంపాదనను కాపాడుకోవ డానికి, వారిని ప్రశ్నిస్తున్న వారి పట్ల అసహ్యకర భాషను ఉపయోగించి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మీడియా సంస్థలు రావడం వల్ల జర్నలిస్టు అనే పదానికి అర్థం వెతుక్కోవలసిన దుస్థితి తలెత్తిందన్నారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయ పార్టీల కోసం ముందుకొస్తున్న వారిపట్ల సమాజం నిశితంగా గమనించాలన్నారు. అలాంటి వారు వేరన్న విషయాన్ని అసలు సిసలైన మిగతా2లో...

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి
# ఆధారాలు
## ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ,ఆగస్టు 01: ఎన్నికల సం ఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సం ఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపిం చారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను మిగతా2లో...

## జాతీయ ఉత్తమ చలనచిత్ర
# అవార్డుల ప్రకటన



- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

న్యూఢిల్లీ,ఆగస్టు 01: 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ– శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

## సిఎంకు కాళేశ్వరం కమిషన్
# నివేదిక అందచేత


2లో


2లో

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

## సాగునీటి జలాలపై
# అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా..?
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్, ఆగస్ట్ 01: సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మిగతా2లో...

## యాదాద్రి థర్మల్ కేంద్రం
# జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం


2లో


2లో

## గుజరాత్‌లో పర్యటించిన
# ఒమర్ అబ్దుల్లా

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు
# రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు


2లో

శనివారం, ఆగస్టు 02, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక 

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేత కు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండే ళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసె ంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

**/హైదరాబాద్,ఆగస్ట్1:** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ-ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు- చేసిన ఈ కమిటీ- ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు

**వికారాబాద్,ఆగస్ట్1:** బీఆర్ఎస్ అధినా యకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శు క్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 01:** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు.

# స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులు ప్రజలకు తెలియజేయా ల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత కలిగిన జర్నలి స్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించి నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనల పట్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతున్న క్రమంలో జర్నలిస్టు కూడా అదే దారిలో వేగంగా పరుగెత్తుతున్నారని అన్నారు. నిజమైన జర్నలిస్టులకు, ఆ ముసుగులో వస్తున్న వారికి మధ్య ఒక లక్ష్మణ రేఖను గీయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పని జరక్కపోతే పత్రికలకే కాదు, దేశ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. జర్నలిస్టుల ముసుగు తొడుక్కుని విద్రోహ చర్యలకు పాల్పడిన సంగతి ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కొందరిని అరెస్టు చేసిన ఘటనల్లో వెలుగులోకి వచ్చాయన్నారు. సామాజిక స్థితిగతులను అర్థం చేసుకోవడం, సంక్షేమ పథకాల్లో లోటు పాట్లను సరిదిద్దుకోవడంతో పాటు పరిపాలనలో పట్టు సాధించాలంటే పత్రికల్లో విశ్లేషణాత్మక కథనాలు ఎంతో అవసరం అన్నారు. తప్పులు జరక్కుండా పరిపాలన అందించాలన్న ఉద్దేశంతో అలాంటి వాటిని నేనెప్పుడూ గమనిస్తూనే ఉంటానని అన్నారు. అబద్దాల పునాదులపైన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుంటే అది ఏదో ఒకరోజు కూలుతుందని విశ్వసించే వాడినని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, నవ తెలంగాణ సాహితీ సంస్థ ఇంచార్జి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్, పత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్ తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయ కుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కు మార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవా ర్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందం గా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్ ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్య మై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

## ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

## రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఆగస్టు 01:** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని




నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగు తుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం



**నల్లగొండ,ఆగస్ట్1:** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శు క్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి ంది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

## రాచకొండ సిపి సుధీర్ బాబు











**రాచకొండ, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 01, (పీపుల్స్ న్యూస్ ) :** విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా అని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుంట్లూరు వద్ద మదర్ డెయిరీ ప్రాంతాన్ని రాచకొండ సిపి సుధీర్ బాబు పాల్గొని వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో కలిసి కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు %ు% రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ, స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, పెట్రో కార్లు, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు, మహిళా పోలీస్ సిబ్బంది సైకిల్ పెట్రోలింగ్ కార్యక్రమం వంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలపై ప్రశంసలు కురిపించారు. డయల్ 100 అత్యవసర సేవలు, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, లోన్ యాప్ మోసాలు, మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాలు, మహిళా భద్రతా చర్యలు, చైన్ స్నాచింగ్ , మొబైల్ దొంగతనాల నివారణ, సైబర్ మోసాల అవగాహన, రోడ్డు భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రజలకు సిపి అవగాహన కల్పించారు. అనంతరం కోలన్ శివరెడ్డి నగర్‌లోని సీనియర్ సిటిజన్ బురగడ్డ అనంతాచార్యులు నివాసాన్ని సందర్శించి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సీనియర్ సిటిజన్ల పట్ల పోలీసులు చూపిస్తున్న శ్రద్ధను ఆయన అభినందించారు.హయత్‌నగర్ పోలీసులు చేపడుతున్న సైకిల్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు వంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నేరాల నిరోధకతకు , గుర్తింపుకు దోహదపడుతున్నాయని కమిషనర్ ప్రశంసించారు.

# సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

## రాచకొండ సిపి సుధీర్ బాబు








**రాచకొండ, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 01, (పీపుల్స్ న్యూస్ ) :** సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ముందస్తుగా చికిత్స తీసుకోవాలని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ అద్వరములో రెండోవిడత ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ ను ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బసవతారక ఇండో క్యాన్సర్, మెడికవర్, సౌజన్య డెంటల్, డా. ఐ అగర్వాల్ డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ లోని పోలీసు సిబ్బంది మొత్తం ఆరోగ్యంగా ఉండాలని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా గుర్తించి ముందస్తుగా చికిత్స చేయించుకోవాలన్నారు. దీనికోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతోందని ఆయన అన్నారు. మే నెలలో మల్కాజిగిరి జోన్ సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా అంబర్పేట్ హెడ్ క్వార్టర్ నందు అంబర్పేట పోలీస్ సిబ్బందికి , ఎల్బీనగర్ జోన్, మహేశ్వరం జోన్ సిబ్బందికి బసవతారం క్యాన్సర్ హాస్పిటల్, మెడికవర్, డా. ఐ అగర్వాల్, సౌజన్య డెంటల్ డాక్టర్లు పాల్గొన్నారు.డా. కల్పన క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ సురేష్ రెడ్డి గుండె సంబంధించిన సమస్యలను వివరించడం జరిగింది వాటి నివారణకు ఎలా జాగ్రత్త తీసుకోవాలి. మహిళ సిబ్బందికి ముందస్తుగా క్యాన్సర్ రాకుండా ఉండే విధంగా చెకప్ లు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపుశనివారం కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఉషారాణి, ఉమెన్ సేఫ్టీ, డిసిపి శ్రీనివాసులు, ట్రాఫిక్, డీసీపీ శ్యాంసుందర్ సిఆర్ హెడ్ క్వార్టర్, సావిత్రి, ఆర్కెఎస్సీ చీఫ్ కో ఆర్డినేటర్, డాక్టర్ లు సరిత, అచ్యుత రావు, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు సీహెచ్ భద్రా రెడ్డి,కృష్ణా రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## పేద ప్రజల హృదయంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న

# ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్

## బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,ఆగస్టు 01, (పీపుల్స్ న్యూస్)** నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ అని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన "కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషి చేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. పేద ప్రజల హృదయంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్ అని అన్నరు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో వృత్తి చేస్తున్నా గీత కార్మికులకు అందరికి సెప్టి మొకులు ఇవ్వాలి

### బీసీడీఓ వినతిపత్రం తో పాటు ఆత్మీయ సన్మానం



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(పీపుల్స్ న్యూస్)** గత రెండుసంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నా తాడి కార్పొరేషన్ చెక్కులు ఎక్స్ గ్రేషియాలు తక్షణమే బాధిత కుటుంబాలకు అందించాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి అధికారి సర్దార్ సింగ్ గారికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడు తూ ఏజెన్సీ లో కల్లు గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కుఅందరికి కాటమయ్య రక్షణ కిట్స్ తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ అన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీఅలాగే గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. లిజనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న పేరు తక్షణమే పెట్టాలని అన్నారు. అనంతరం బీసీడీఓ గా బాధ్యత లు చేపట్టిన సందర్భంగా సర్దార్ సింగ్ గారిని ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

# మంత్రి అనుసార్ల బెదిరింపులకు మనిషిక క్షోభకు గుర్రై చని పోయిన బిళ్ళ మల్లయ్య భూమి వారసులకే చెందాలి

### డా జాడి రామరాజు నేత



**ములుగు జిల్లా ప్రతినిధి (కన్నాయిగూడెం ) ఆగస్టు 01 (పీపుల్స్ న్యూస్)** కన్నాయిగూడెం మండలం లోని బుట్టాయిగూడెం గ్రామం లో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి అండ చూసుకొని కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన బిళ్ళ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ కి ఓటు వెయ్యలేదనే ఒకే ఒక్క కారణం తో గత 18నెలల నుండి పట్టా భూమిని ఆక్రమించుకోవడం కోసం కాంగ్రెస్ నాయకులు బ్లాక్మెయిల్. చెయ్యడం అక్రమ కేసులు పెడతామని బెదిరింపులు చెయ్యడం వలన మానసిక క్షోభకు గుర్రై చని పొయ్యారని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు మానసిక క్షోబాకు గుర్రైన బిళ్ళ మల్లయ్య చనిపోతే అతని పట్టా భూమి లో కూడా కర్మకాండలు చెయ్యకుండా అడ్డుకొని రాక్షసనందం పొందుతున్న మంత్రి అనుసార్లపైన చట్టపరమైన చర్యలు తీసుకొని బిళ్ళ మల్లయ్య వారసులకే చెందే విదంగా చూడాలని అన్నారు ఇప్పటికైనా కన్నాయిగూడెం మండలం లోని బడుగు బడుగుబలహీన వర్గాల మేధావులు పత్రిక మిత్రులు ప్రజాసంఘాల నాయకులు ఒక్కసా రి ఆలోచించండి అధికారం అడ్డుపెట్టుకొని అమాయకుల భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపీతం చేస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందానిఅన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతఅభివృద్ధి కోసం ప్రజల రక్షణ కోసం స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన బీజేపీ పార్టీ అభ్యర్థులను గెల్పిస్తే కన్నాయిగూడెం మండల ప్రజలకు రక్షణ కవసంగాఅండగా ఉంటామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# గాంధీనగర్ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01 , (పీపుల్స్ న్యూస్ ) :** శ్రావణ శుక్రవారం సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాత కన్నమ్మ గోవింద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు జల్దా రాఘవులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేందర్, ఎల్లయ్య, రవి, సాయి గౌడ్, లక్ష్మి నాథ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, నర్సింహా,తిమ్మయ్య, నవీన్, విజయ్, వెంకట్ సాయి, బిక్షపతి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01, (పీపుల్స్ న్యూస్ ) :** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆల యంలో శుక్రవారం స్వామి వారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించు కున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుపు దాడులు భారీగా నగదు స్వాధీనం: ఏసీబీ

హైదరాబాద్, ఆగస్ట్ 01: ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచిం చారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టికర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్‌కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ. 5.75 లక్షల నగదు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి




వచ్చాయన్నారు.అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ. 1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు / ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ. 30.32 లక్షల నగదు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ. 39 కోట్లకుపైగా ఉందన్నారు.మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ. 1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు

# ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

తాండూర్: ఆర్టీసీ బస్సులో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 87 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు దాని గురించి మాట్లాడడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఆటో డ్రైవర్ల కోసం చర్చించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఆటో కార్మికుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని సూచించారు. యూనియన్ మండల కోశాధికారి ఓరగంటి శుభాకర్, జనరల్ సెక్రెటరీ కొత్త శంకర్, ఉపాధ్యక్షుడు చాంద్ ఖాన్, సలహాదారులు విద్యాసాగర్, గౌరవ సలహాదారులు రాజనంద్, కార్య నిర్వాహక సభ్యులు రేగుల రవి, వివిధ అడ్డాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాల్గొన్నారు.



# మేం ఎవర్నీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదు

## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు గురువారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేస్తూ స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సిందేనని న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. లేకపోతే కోర్టు ధిక్కరణ చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్తున్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదు.. మేము బీఆర్ఎస్ నుండి ఎవరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదు అని వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ ఘాటుగా స్పందించింది. ఉప ఎన్నికలు వస్తాయనే భయం అప్పుడే కోమటిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో మొదలైంది అని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అందుకే కాంగ్రెస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. ఈ సందర్భంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావిస్తూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పలు ప్రశ్నలు సంధించింది. ఈ పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు ఆహ్వానించారు..? ఎవరు చేర్చుకున్నారు..? అని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించింది కోమటిరెడ్డికి బీఆర్ఎస్ పార్టీ



సంధించిన ప్రశ్నలు ఇవే..1) పార్లమెంటు ఎన్నికల్లో దానం నాగేందర్‌కు కాంగ్రెస్ బీ-ఫాం ఇచ్చిన గాడిద కొడుకు ఎవడు?2) ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిపాదనలు కాదని, అరికెపూడి గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన సన్నాసి ఎవడు3) కడియం శ్రీహరి ఇంటికి వెళ్లి, కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన సుప్పనాతి ఎవరు?4) కాలె యాదయ్యకు కాంగ్రెస్ కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయించిన దగుల్బాజీ ఎవరు?5) ఇంటికి వెళ్లి మరీ పోచారం శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి పిలిచి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో కండువా కప్పించిన పిట్టలదొర రేవంత్ రెడ్డి కాదా?6) ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్ అయిన జగిత్యాల జీవన్ రెడ్డి రాజకీయంగా నా గొంతుకోశారని రోజూ దుమ్మెత్తిపోస్తున్నది సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు కాదా?7) బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగి వెళ్ళొద్దని బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని బెంగళూరు తీసుకెళ్లి, కాళ్లు పట్టుకున్న చిల్లరగాడు ఎవడు?8) ప్రకాష్ గౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి, దాన్ని దేవుడి కండువా అని అబద్ధాలాడిన నల్లికుట్లోడు ఎవడు?9) గూడెం మహిపాల్ రెడ్డిని ఇంటికి పిలిపించుకుని కాంగ్రెస్ జెండా కప్పిన అష్టదరిద్రుడు ఎవడు?10) ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఉన్న ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని కాంగ్రెస్‌లో చేర్చుకుని పత్రికల్లో పిచ్చి రాతలు రాయించి శునకానందం పొందినోడు ఎవడు?

# ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని

## విద్యార్థులు, తల్లిదండ్రులు రాస్తారోకో

మక్తల్ : మండలంలోని ఖానాపూరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ విద్యార్థులు రాస్తారోకోను నిర్వహించారు. అనుగొండ రోడ్డుపై విద్యార్థులు రాస్తారోకోచేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండగా వీరిలో ఒకరు ఉన్నత విద్యకోసం సెలవు పై , మరొకరు అనారోగ్య సమస్యతో డిప్యూటేషన్‌పై ఇతర జిల్లాకు వెళ్లడంతో ఒక్కరే పనిచేస్తున్నారు. మరో ఇద్దరిని డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపినప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదంటూ మంది విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలవపేతం చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడమే కాని ఉపాధ్యాయులను నియమించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. 160 మంది విద్యార్థులకు 5గురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురితోనే సరిపుచ్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ని క్లస్టర్ హెడ్మాస్టర్ వెంకటయ్య గౌడ్ రాస్తారోకో వద్దకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు.



# డోర్నకల్ నా గడ్డ సత్యవతి రాథోడ్ అడ్డా తేల్చిచెప్పిన మాజీ మంత్రి

మహబూబాబాద్, ఆగస్ట్ 01 : సుప్రీంకోర్టు తీర్పుతో మూడు నెలల అనంతరం ఉప ఎన్నికలు తథ్యమని, బీఆర్ఎస్ శ్రేణులు ఉప ఎన్నికల సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గం సీరోల్ మండలంలోని మన్నెగూడెం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని బీఆర్ఎస్ స్వాగతిస్తున్నది. సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకు పుట్టింది. రానున్న మూడు నెలల కాలంలో 10 నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికలకు మా పార్టీ సిద్ధం అవుతుంది. ఈ దిశగా పని చేద్దామని కార్యకర్తలకు సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు.కోర్టు తీర్పుతో అంతిమంగా సత్యం ధర్మం గెలిచింది. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో గిరిజనులకు స్వర్ణ యుగం అని, అనేక ఏళ్లుగా ఎదురుచూసిన తాండలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసి, 6 శాతం ఉన్న రిజర్వేషన్ 10 శాతానికి పెంచుకున్నామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధిపై, గిరిజన సమాజానికి స్థానిక ఎమ్మెల్యే , గిరిజన శాఖ మంత్రి 20 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకుండా దాటవేస్తూ, మా పార్టీ విషయాలు మాట్లాడుతున్న ఎమ్మెల్యేను కోరుతున్న కుటుంబం అన్నాక చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. వాటిని మేము పరిష్కరించుకుంటాం అది మీకు అవసరం లేదు మీరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి, మీరు చేసిన అభివృద్ధి



ఏంటో చెప్పాలి అని మేము మళ్ళీ అడుగుతున్నామ్. డోర్నకల్ అనేది నా గడ్డ.. సత్యవతి రాథోడ్ అడ్డా.. నేను ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే పెళ్లి చేసుకున్నాను, ఇక్కడే ఎమ్మెల్యే అయ్యాను, నా భర్త చనిపోతే కూడా ఆ యొక్క కార్యక్రమం ఈ గడ్డమీదనే పూర్తి చేసుకున్నాను. మంత్రిగా ఇక్కడ నుండే పరిపాలన సాగించాను, జిల్లాలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాను, అలాంటి నాకు డోర్నకల్ రావడానికి ఎవరి దయాదాక్షిణ్యాలు పర్మిషన్ కానీ అవసరం లేదని తెలియాచేస్తూ మీ మాటలను ఖండిస్తున్నానని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీని, నన్ను విమర్శిస్తే మీరు పెద్దవాళ్లు అవుతామని అనుకునే మీ అనాలోచితం నిర్ణయం సరికాదు.మీరు ఎమ్మెల్యేగా డోర్నకల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి గిరిజనాభివృద్ధ కి మీరేం చేశారు? మీకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని డోర్నకల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, మీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, భద్రాచలం ఎమ్మెల్యే ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కేంద్రానికి విన్నవించారు, అది మీ పార్టీ నిర్ణయమా లేక భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు నిర్ణయమా? ముందు అది చెప్పాలి, మీ పార్టీలో డబుల్ స్టాండ్ పనిచేస్తుంది, రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టి ప్రశ్నించాలి. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ మీరంటే నాకు గౌరవం ఉంది. ఆ యొక్క గౌరవాన్ని మీరు తగ్గించుకోవద్దని నేను కోరుతున్నానని సత్యవతి రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాం రెడ్డి, మన్యు ప్యాట్నీ, బొడ శ్రీను, తేలూరి శ్రీను, వీరస్వామి, ముత్తయ్య, రుద్ర శీను, ఆకులూరి వెంకన్న, కొత్త వీరబాబు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.4 వేలు లంచం

## తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్ఐ

మహబూబ్‌నగర్ : జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ తహసీల్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడి చేస రూ. 4వేలు లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలసుబ్రమణ్యంను) రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారుకల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోగా ఆర్ఐ రూ.4వేలను డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో అధికారులు శుక్రవారం దాడులు చేసి ఆర్ఐను పట్టుకున్నారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆర్ఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. పబ్లిక్ సర్వెంట్ ఎవరైనా అవినీతి, అక్రమా లకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.



# సమన్వయంతో పనిచేసి అన్ని స్థానాల్లో గెలుపొందాలి : లకావత్ గిరిబాబు

జూలురుపాడు, ఆగస్టు 01 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అన్ని స్థానాల్లో గెలుపొందాలని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జూలూరుపాడు మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశానికి గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు తలుచుకుంటూ కాంగ్రెస్ వాళ్ల మాయమాటలతో మోసపోయామని మదన పడుతున్నారన్నారు.అధికారంలోకి రావడానికి నోటికి వచ్చిన హామీలు ఇచ్చినట్లు దుయ్యబట్టారు. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్ల పేరుతో మొత్తం 420 హామీలు ఇచ్చి నేడు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని దురవస్థ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు రాబోవు రోజుల్లో మరోమారు పోరాట పటిమ చాటి స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపొందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా, పార్టీ మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్,పురస్తపురపు రామకృష్ణ, పోతురాజు కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరకు ఎందరో ఎస్సీ మంత్రులున్నా, స్పీకరున్నా ఎస్సీలకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొండి 'చేయే' మిగులుతున్నది అని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో ఇట్లెన్నడూ జరగలేదు అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్ ప్రభుత్వం ఎస్సీలకు ప్రత్యేక గైడ్ లైన్స్ తీసుకొచ్చింది. ఇంజనీరింగ్ కాలేజీలో చేరాలంటే ఫీజు విద్యార్థులే కట్టాలంట.ఇది కూడా కేవలం ఎస్సీలకు మాత్రమే ప్రత్యేక నిబంధన అంట. లక్ష రూపాయల ఫీజు ఎస్సీ విద్యార్థులు ఎలా కడుతారు? ఎందుకింత కోపం పేదల మీద రేవంత్ రెడ్డి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు.గత ఏడాది వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, మెయింటనెన్స్ ఫీజు అన్నిటిని ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ కింద కాలేజ్ అకౌంట్‌కి పంపేవారు. కానీ ఈ ఏడాది నుండి కాలేజీకి చెల్లించే ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బులు, విద్యార్థుల అకౌంట్‌కి పంపిస్తామని చెబుతుంది. గత సంవత్సరం వరకు కాలేజీ యాజమాన్యాలు ఒక్క రూపాయి ఫీజు అడగకుండానే అడ్మిషన్ ఇచ్చేవారు. కానీ ఇపుడు %జూగ్రాజజుు% మంచి ర్యాంకు తెచ్చుకుని కన్వీనర్ కోటాలో సీటు పొందినా, ఖచ్చితంగా కాలేజీ ఫీజు కడితేనే అడ్మిషన్ ఇస్తామని చెబుతున్నారు. ఏమన్నా అంటే చూడండి ప్రభుత్వమే గైడ్ లైన్స్ ఇచ్చింది అని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారుచేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు విద్యాజ్యోతుల పథకం పెట్టింది ఇలా మోసం చేయడానికేనా అని ఖర్గేను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం ఎస్సీలే ఏం పాపం చేశారు? వారు ఇంజనీరింగ్ చదువులు చదువవద్దా? ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి కోర్సులు చేయద్దా? సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌లో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం/అధికారులు చెప్పలేదు ఎందుకు? అన్ని వర్గాలను కాకుండా కేవలం ఎస్సీలకే ఈ అనాగరిక నిబంధన ఎందుకు? బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాంచందర్ రావు ఎస్సీ వర్గీకరణ చేశామని ఒక పక్క చెబుతూ, మరో పక్క ఈ ఫీజుల దోపిడీ ఏమిటీ? కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలాంటి అన్యాయం జరగలేదు. రేవంత్ రెడ్డి, మిగతా మంత్రులు రాజీనామా చేయండి లేదా లేదా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.




# గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు

జోగులాంబ గద్వాల : జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ శాఖల వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉండవల్లి జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించామని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా, భద్రతా, మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు.

# దేశంలో హాట్ టాపిక్ గా మారిన కేరళ నన్స్ అరెస్ట్



**కేరళ:** ఛత్తీస్‌ఘఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జూలై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్, సిస్టర్ ప్రీతి మేరీ, ఇంకా సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌లను ఛత్తీస్‌ఘఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చ నీయాంశమైంది. పార్లమెంటు వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజులకు లేఖ రాశారు.కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం కేరళకు వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగానన్స్‌నుఅరెస్టు సెంట్రల్ జైలులో ఉంచారు.

# ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్ర

## రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి రిజిజు విమర్శలు



**న్యూ ఢిల్లీ:** రాజ్యాంగ సంస్థలను బెదిరించడం రాహుల్ గాంధీ ఇదే తొలిసారని కాదని.. ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్రగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. రాహుల్ ఆలోచనా ప్రమాదకరమని.. ప్రతిపక్షాలు బాగా ప్రణాళికాబద్ధంగా, దుర్మార్గంగా ప్రణాళిక వేసుకుని రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ శైలి కారణంగా ప్రతిపక్షాల్లోనూ అసమ్మతి పెరుగుతోందని రిజిజు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా అంతర్గతంగా రాహుల్ గాంధీని వ్యతిరేకించడం ప్రారంభించారని.. ఆయన నీచ రాజకీయాలు చేస్తున్నారని, దేశ ప్రతిష్టను నాశనం చేయాలని కోరుకుంటున్నారని ప్రజలు అంటున్నారన్నారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు.చర్చ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి పార్లమెంట్ కార్యకలాపాలను కొనసాగనివ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ పదే పదే భారత వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ప్రతిష్ట గురించి ఎవరూ అవమానకరమైన వ్యాఖ్యలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడు ఏం కాదని.. ప్రతిపక్ష నాయకుడిగా దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, పార్లమెంట్‌కు అంతరాయం కలిగించడం సరైంది కాదన్నారు. పార్లమెంటు పనిచేయకపోవడం వల్ల ప్రతిపక్షాలు ఎక్కువగా నష్టపోతున్నాయని, ఎందుకంటే వారి సమస్యలను సభలో లేవనెత్తలేరన్నారు. నిబంధనల ప్రకారం లేవనెత్తగల అంశాలను ప్రతిపక్షం చర్చించదని విమర్శించారు. సభ్యుల డిమాండ్ మేరకు సీఐఎస్ఎఫ్‌ని మోహరించారని.. పార్లమెంటులో భద్రత పెంపు గురించి లేవనెత్తిన ప్రశ్నల మధ్య, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పరిస్థితిని స్పష్టం చేశారు.ఎంపీల భద్రతా సంబంధిత డిమాండ్ల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. పార్లమెంటులో భద్రత పెంచాలని ఎంపీలు స్వయంగా డిమాండ్ చేశారని, అందుకే ను మోహరించామని రిజిజు అన్నారు. పార్లమెంటు లోపల చాలాసార్లు, కొంతమంది సభ్యులు ట్రెజరీ బెంచ్ టేబుల్‌పైకి ఎక్కుతారని.. వెల్‌లోకి వచ్చి దూకుడుగా ప్రవర్తిస్తారన్నారు. అలాంటి చర్యలను నివారించడానికి భద్రతా దళాలను మోహరించారన్నారు. ఏ ఎంపీ మాట్లాడకుండా ఆపబోమన్నారు. ఎంపీ దుర్మార్గపు కార్యకలాపాలకు పాల్పడితే తప్ప, భద్రతా దళాలు ఎలాంటి చర్యలు తీసుకోవన్నారు. ఎంపీలు దూకుడుగా వ్యవహరిస్తే.. వారిని ఆపేందుకు ఏర్పాట్లు చేస్తారన్నారు. సర్ పై పార్లమెంటులో చర్చకు ప్రతిపక్షం డిమాండ్ చేయడంపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే, ఆయా అంశాలను చర్చించలేమని స్పష్టం చేశారు. ఎందుకంటే ఇది రాజ్యాంగ సంస్థ ఆమోదించిన ప్రక్రియ అని.. నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ సర్‌పై చర్చించలేమని.. ఇదేం తొలిసారిగా జరుగడం లేదన్నారు.

# యోగి ఆదిత్యనాథ్‌పై బయోపిక్‌కు సెన్సార్

# బోర్డు షాక్ సర్టిఫికెట్ నిరాకరణ



**ఉత్తరప్రదేశ్ :** ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది.ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటుడు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్'అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది.అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడు ఎటువంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

## ఆర్ఎస్ఎస్ చీఫ్‌ను అరెస్టు చేయాలని ఆదేశాలు మాజీ పోలీసు అధికారి వెల్లడి



**ముంబై:** సంచలనం సృష్టించిన 2008 మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసు విచారణ బృందంలో ఉన్న యాంటీ-టెర్రర్ స్క్వాడ్ మాజీ అధికారి మహబూబ్ ముజావర్ కీలక ఆరోపణలు చేశారు. విచారణ సమయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మాలేగావ్ కేసులో నిందితులు ఏడుగురిని ముంబై ప్రత్యేక కోర్టు గురువారంనాడు నిర్దోషులుగా ప్రకటించిన నేపథ్యంలో ముజావర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కేసులో నిర్దోలుగా బయపడిన ఏడుగురిలో బీజేపీ మాజీ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నర్ ప్రసాద్ పురోహిత్ కూడా ఉన్నారు.దర్యాప్తును తప్పుడు మార్గంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం జరిగిందని, దీనికి తాను అభ్యంతరం చెప్పడంతో తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని ముజావర్ తెలిపారు. 2009 మార్చిలో మోహన్ భాగవత్ ఆర్ఎస్ఎస్ చీఫ్ అయ్యారు. ఆయనను అరెస్టు చేయాల్సిందిగా చీఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి పరమ్ బీర్ సింగ్ సహా పలువురు అధికారులు తనకు ఆదేశాలిచ్చారని ఆయన తెలిపారు. అయితే అధికారుల ఆదేశాలు పాటించేందుకు తాను నిరాకరించడంతో తనపై కేసులు పెట్టారని, ఆ తర్వాత తాను నిర్దోషిగా బయటకు వచ్చానని చెప్పారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముజావర్‌ను సస్పెండ్ చేసింది.మాలేగావ్ కుట్ర బయట పడింది: దేవేంద్ర ఫడ్నవిస్ముజావర్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ స్పందించారు. 2008 కుట్ర బయటపడిందని వ్యాఖ్యానించారు. మాలేగావ్ పేలుళ్ల ఘటన నవరాత్రి పండుగకు కొద్దిగా ముందు రంజాన్ మాసంలో చోటుచేసుకుందని, ముస్లిం కమ్యూనిటీని భయభ్రాంతులను చేసేందుకే ఈ ఘటన జరిగిందని అప్పట్లో ఎన్ఐఏ వ్యాఖ్యానించింది. 2008 సెప్టెంబర్ 29న జరిగిన పేలుడులో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా గాయపడ్డారు. 2018లో విచారణ ప్రారంభమై ఈ ఏడాది ఏప్రిల్ 19తో పూర్తయింది. మోటార్ బైక్‌లో పేలుడు పదార్థాన్ని అమర్చినట్టు ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయిందని ప్రత్యేక కోర్టు బుధవారంనాడు పేర్కొంటూ నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది.

# తుంగభద్రకు వరద తగ్గుముఖం

**-ఐదు క్రస్ట్‌గేట్లకు కుదించిన బోర్డు అధికారులు**



**బళ్లారి(బెంగళూరు):** పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తుంగభద్రనుంచి బుధవారం వరకు 20 క్రస్ట్‌గేట్ల నుంచి నీటిని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే.. వరద తగ్గుముఖం పట్టడంతో గురువారం కేవలం ఐదు క్రస్ట్‌గేట్లకు పరిమితం చేశారు. ప్రస్తుతం రెండు క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తి ఒక్కో గేటు నుంచి 5,326 క్యూసెక్కులు,మరో మూడు గేట్లను 3.5 అడుగుల మేరకు ఎత్తి ఒక్కోగేటు నుండి 3,870 క్యూసెక్కుల చొప్పున మొత్తం 22,262 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. వరద తగ్గుముఖం పట్టడంతో పరిమితం చేశారు. రెండు క్రస్ట్‌గేట్లను ప్రస్తుతం జలాశయంలో గురువారం మధ్యాహ్నం 12గంటల నాటికి జలాశయంలో నీరు 1624.83 అడుగులకు చేరగా, జలాశయంలో 75.93 టిఎంసీల నీటికి పరిమితం చేశారు.

# అత్యాచారం కేసులో మాజీ ఎంపీ

## రేవణ్ణను దోషిగా తేల్చిన కోర్టు



**బెంగళూరు:** సంచలనం సృష్టించిన అత్యాచారం కేసులో జనతాదళ్ సెక్యులర్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను దోషిగా పేర్కొంటూ బెంగళూరు ప్రత్యేక కోర్టు తీర్పునిచ్చింది. మాజీ ఎంపీ తనపై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ హసన్ జిల్లా హొలెనరసిపుర రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై దాఖలైన ఫిర్యాదుకు సంబంధించిన కేసులో కోర్టు ఈ తీర్పునిచ్చింది. జులై 18న ఈ కేసులో విచారణ పూర్తి కాగా.. తీర్పును రిజర్వ్ చేశారు న్యాయమూర్తులు. తాజాగా ప్రత్యేక కోర్టు తీర్పును వెలువరించింది. శిక్షాకాలాన్ని ఆగస్టు 2న ప్రకటించనుంది.పలువురు మహిళలపై ప్రజ్వల్ లైంగిక దాడులకు పాల్పడినట్టు చూపిస్తూ 2,000కు పైగా వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వెలుగు చూడటం సంచలనమైంది. దీనిపై 2024లో ఆయనపై నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ప్రజ్వల్ కుటుంబానికి చెందిన ఫామ్ హౌస్‌లో పని చేసే మహిళ 2024 ఏప్రిల్‌లో మొదటగా ఆయనపై ఫిర్యాదు చేసింది. 2021 నుంచి పదేపదే తనపై అత్యాచారం చేశారని, బయటకు చెబితే వీడియోలు విడుదల చేస్తామని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేశారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించింది.సుదీర్ఘ కాలంగా విచారణ జరుగుతున్నందున తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ప్రజ్వల్ ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే విచారణ కోర్టును ఆశ్రయించాలని, కోర్టు ఇచ్చే ఆదేశాల ప్రకారం పైకోర్టుకు అప్పీల్ చేసుకోవచ్చని హైకోర్టు జులై 9న పేర్కొంది. దీంతో రేవణ్ణ తిరిగి విచారణ కోర్టును ఆశ్రయించగా, బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# బిహార్ ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసిన ఈసీ




**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నేపథ్యంలో కీలకమైన ముసాయిదా జాబితా ను ఎన్నికల కమిషన్‌శుక్రవారంనాడు విడుదల చేసింది. 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90,817 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా జాబితా ఇది. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో రాష్ట్రంలోని 38 జిల్లాల కలెక్టర్లు ముసాయిదా జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశారు. ఫిర్యాదుల జాబితా అందుబాటులో లేనప్పటికీ, ఓటర్లు తమ పేర్లను ఈసీ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.ముసాయిదా జాబితా పబ్లిష్ కావడంతో 'క్లెయిమ్స్, అబ్జెక్షన్ల' సమయం మొదలైంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు చేసుకునేందుకు గడువు విధించారు. తమ పేర్లు పొరపాటున జాబితాలో చోటుచేసుకోని పక్షంలో దానిని సరిచేయాల్సిందిగా అధికారులను ఓటర్లు సంప్రదించవచ్చు. ఇది రాజకీయ పార్టీలకు, ఎన్నికల కమిషన్‌కూ కూడా కీలక దశగా చెప్పుకోవచ్చు.ఈసీ ఇటీవల ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి విషయాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తూ వచ్చింది. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని, 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్టు తెలిపింది. మరో 7 లక్షల మంది రెండు చోట్ల ఓట్లు నమోదు చేసుకున్నట్టు కూడా అధికారుల పరిశీలనలో తేలింది. కాగా, ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారంటూ విపక్షాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

## డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ ప్రైజ్ ఇవ్వాల్సిందేనట



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సిందేనట. అందుకోసం అమెరికా మరోసారి డిమాండ్ చేసింది. థాయ్‌లాండ్‌కాంబోడియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తాజాగా మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించిన నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందించింది. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లివెట్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ అన్నివిధాలా అర్హుడేనని అన్నారు. ఈజిప్ట్-ఇథియోపియా మొదలుకొని తాజాగా థాయ్‌లాండ్ కాంబోడియాల దాకా.. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సగటున నెలకు ఓ యుద్ధాన్ని నిలువరించారని కరోలిన్ చెప్పారు. దాడులు, ప్రతిదాడులతో రగిలిపోతున్న దేశాలను ఆయన శాంతింపజేశారని వివరించారు. ఆయా దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులకు ఫోన్‌చేసి యుద్ధం ఆపేయాలని హెచ్చరించారని తెలిపారు. దాంతో పలు దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోయాయని చెప్పారు.ట్రంప్ జోక్యంవల్లే థాయ్‌లాండ్‌కాంబోడియా, ఇజ్రాయెల్ ఇరాన్, రువాండా-కాంగో (డీఆర్సీ), ఇండియాపాకిస్థాన్, సెర్బియా కొసావో, ఈజిప్ట్‌లఇథియోపియా దేశాల మధ్య యుద్ధాలు ఆగాయని కరోలిన్ అన్నారు. ట్రంప్ జోక్యం చేసుకోకుంటే ఈ యుద్ధాలవల్ల భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించేదని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ దేశాల మధ్య ఉద్రిక్తతలను చల్లార్చి శాంతిని నెలకొల్పిన ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.కాగా భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదేపదే ప్రకటిస్తుండటంతో నరేంద్రమోదీ సర్కారుపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. భారత్-పాక్ సరిహద్దు సమస్యల విషయంలో థర్డ్ పార్టీ జోక్యాన్ని అంగీకరించబోమని ఓవైపు చెబుతూనే ట్రంప్ జోక్యాన్ని ఎలా అంగీకరించారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ విషయంలో ట్రంప్ జోక్యం ఉందనిగానీ, లేదనిగానీ ప్రభుత్వం స్పష్టంగా చెప్పడంలేదు. దాంతో విపక్షాలు సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

## ప్రభుత్వ పథకాల యాడ్స్‌లో మాజీ సీఎంల పేర్ల వాడకంపై మద్రాస్ హైకోర్టు బ్యాన్

**మద్రాస్ :** ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం వాడే పేర్ల విషయంలో తమిళనాడు ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా తీసుకురాబోయే ప్రజా సంక్షేమ పథకాల ప్రచారం కోసం జీవించి ఉన్న నేతలపేర్లు వాడొద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ప్రచార ప్రకటనల్లో మాజీ ముఖ్యమంత్రుల చిహ్నాలు, డీఎంకే పార్టీ గుర్తులు, జెండాను ఉపయోగించకుండా నిషేధించింది.ఈ విషయాన్ని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అన్నాడీఎంకే పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. ఉంగలుడాన్ స్టాలిన్ ' పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పేరును ఉపయోగించడాన్ని షణ్ముగం సవాల్ చేశారు. ఈ అంశంపై తాము ఇచ్చిన ఉత్తర్వులు ఏ ప్రభుత్వ పథకం ఆవిష్కరణ, అమలుకు అడ్డంకి కాబోదని న్యాయస్థానం స్పష్టంచేసింది. అలాగే ఈ వ్యాజ్యంపై రాష్ట్ర ప్రభుత్వం, డీఎంకే పార్టీ తమ స్పందనలు తెలియజేయాలని ఆదేశించింది.

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

● వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి ● సంబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన




**న్యూఢిల్లీ,ఆగస్ట్1:** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు– నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# మీ ఆలోచనలే మిమ్మల్ని నిర్దేశిస్తాయి



మీకు వచ్చే ఆలోచనలే మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడతాయి. అంటే మీ జీవితకాలంలో మీరు నేర్చుకున్న పాఠాలు, విలువలు, మీరు బాల్యంలో తీసుకున్న శిక్షణ మొదలైనవన్ని మీ జీవితకాలంలో ఎదో ఒక సందర్భంలో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలోకి తీసుకొని వెళతాయి. ఒకవేళ మీరు అలాంటి స్థానంలో లేరు అంటే అది మీ అభ్యాసన లోపం కాదు. మీరు శిక్షణను సరిగ్గా ఉపయోగించుకోలేదని అర్థం. ఓ జాలరి నివసించే ఊరిలో ఒక కోటీశ్వరుడు కూడా ఉండేవాడు. జాలరి ప్రతిరోజు సముద్రంలో వేటకి వెళ్ళి వలకి చిక్కిన చేపలను అమ్ముకొని వచ్చిన డబ్బులతో పిల్లల్ని పోషించుకునేవాడు. అలాగే కోటీశ్వరుడు తన దగ్గర వున్న డబ్బుమీద నియంత్రణ లేకుండా విపరీతంగా ఖర్చుపెట్టి వున్నదంతా పోగొట్టుకొని జాలరి ఇంటి పక్కన వున్న ఓ ఇంట్లోకి మారుతాడు.ఆ పేదరికంలో వున్న జాలరితోపాటు ఇతను కూడా రోజు సముద్రంలో చేపల వేటకి వెళ్ళేవాడు. పేదజాలరి వలకి చిక్కిన చేపల్ని తన దినచర్యలో భాగంగా అమ్ముకొని కాలం వెళ్ళదీసేవాడు. అతని ఇంటి పక్కన వున్న మరొక జాలరి మాత్రం తన వలకు చిక్కిన చేపల్ని అమ్ముకొని వాటి ద్వారా వచ్చిన డబ్బుల్ని తన కుటుంబ అవసరాలుపోను మిగిలినవి పొదుపు చేసుకునేవాడు. ఇలా రోజులు గడుస్తున్న కొద్దీ పేదజాలరి పేదవాడిలాగే ఉండిపోయాడు. పేదజాలరి ఇంటి పక్కకు మారిన మరొక జాలరి మాత్రం తను పోగేసుకున్న డబ్బులతో చిన్న చిన్న పడవలను, మరబోట్లను కొని ఇంకా ఎక్కువగా చేపలు పట్టి కోట్లకు అధిపతిగా మారుతాడు. చూశారా పేదరికంలో వున్న జాలరి పేదవాడిగానే మిగిలిపోతే కోటీశ్వరుడిగా వుండి డబ్బు మీద నియంత్రణలేక పేదవాడిగా మారి జాలరి ఇంటి పక్కకు వెళ్ళి మళ్ళీ కోటీశ్వరుడిగా మారతాడు.ఇక్కడ కోటీశ్వరుడు తన స్వయం కృతాపరాధం వల్ల పేదవాడిగా మారి మళ్ళీ తను సంపాదించిన చిన్న మొత్తంలో దాచుకొని వ్యాపారాన్ని విస్తృతం చేసి రెండోసారి మళ్ళీ ధనవంతుడయ్యాడు. మరి పేద జాలరి మాత్రం అలా ఆలోచించలేకపోయాడు.

# ఐక్య ప్రతిఘటనే మార్గం



ట్రంప్‌తో కౌగిలింతల వల్ల భ్రమలు తప్ప నికరమైన ప్రయోజనం ఏమీ లేకపోయిందన్నమాట. టారిఫ్‌ల విషయమై భారతదేశంతో ఒకవైపు చర్చలు ఇంకా జరుగుతండగానే, తమ వైపు నుంచి 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ప్రకటించివేసారు. తమతో ఒప్పందాలు చేసుకోవటానికి ప్రపంచ దేశాలకు ఆయన విధించిన 90 రోజుల గడువు నేడు (ఆగస్టు 1) ముగియవలసి ఉంది. తను గడువు విధించింది ఏప్రిల్ 2న. మిగిలిన దేశాల విషయం కొద్ది సేపు అట్లుంచితే, భారత ప్రభుత్వం వెంటనే చర్చలకు సంసిద్ధత ప్రకటించింది. వాణిజ్య మంత్రి పీయూస్ గోయెల్, ఆయన శాఖ అధికారులు పలుమార్లు వాషింగ్టన్ వెళ్లి అమెరికా అధికారులతో చర్చలు జరిపారు. గడువు సమీపిస్తుండగా గత వారం రోజులలో వచ్చిన వార్తలను బట్టి, పలు అంశాలపై అంగీకారం కుదరగా, వ్యవసాయోత్పత్తులు, పాడి ఉత్పత్తుల వంటివి కొన్ని ఇంకా మిగిలిఉన్నాయి.ఆ చర్చలు ముగిసేలోగా, ఇప్పటికే అంగీకారం కుదిరిన వాటితో మొదట ఒక 'మినీ ఒప్పందం' ప్రకటించగలరని ట్రంప్ కూడా అటువంటి సూచనలు చేసారు. కాని, ఇంతలోనే అకస్మాత్తుగా అన్ని విధాలైన ఉత్పత్తులపై 25 శాతం సుంకమని ప్రకటించారు. దీనిపై భారత ప్రభుత్వ స్పందన ఈ వ్యాసం రాసే సమయానికి పూర్తి వివరాలతో ఇంకా తెలియవలసి ఉంది గాని, ట్రంప్ నిర్ణయం తప్పక ఆశ్చర్యాన్ని కలిగించి ఉంటుంది. అయితే, ఎపుడు ఏమి చేస్తారో, తిరిగి ఏమాట ఎపుడు మార్చుకుంటారో తెలియదనే పేరు అమెరికా అధ్యక్షునికి టారిఫ్‌లే గాక అన్ని విషయాలలో ఇప్పటికే కలిగింది గనుక, ఈ విషయంలోనూ రానున్న రోజులలో మార్పు ఏమైనా ఉంటుందేమో చూడాలి. లేదా, అన్ని సరకులపై 25 శాతమన్నది చాలా ఎక్కువ గనుక, ఇది ఇండియాను ఒత్తిడి చేసేందుకు ఉద్దేశించిన ఎత్తుగడ అయినా కావచ్చు.ట్రంప్ మొదట అన్ని దేశాలపై మూకుమ్మడిగా సుంకాల హెచ్చింపును ప్రకటించినపుడు ఆస్థాయి వేర్వేరు దేశాలపై వేర్వేరు విధాలుగా ఉంది. 20 శాతం, 30 శాతం నుంచి మొదలుకొని, అత్యధికంగా చైనాపై 245 శాతం వరకు వెళ్లి, అంతలోనే 145 శాతానికి తగ్గారు. చర్చల క్రమంలో అందరిపైనా మార్పులు ఉండవచ్చునని సూచిస్తూ, ఏ మార్పులు ఏట్లున్నా బేసిక్ హెచ్చింపులు మాత్రం 10 శాతమని, అంతకన్న ఎవరికీ తగ్గింపు ఉండదని ప్రకటించారు. దానిని బట్టి, అమెరికాకు ఇండియా "మిత్ర" దేశం అయినందున, బహుశా మనకు 10 శాతానికి లేదా 15 శాతానికి పరిమితం కావచ్చునన్న ఆశాభావాలు ఉండేవి. కాని, మిత్రత్వానికి, ఆర్థిక వ్యవహారాలకు సంబంధం లేదని ట్రంప్ ఇపుడు తేల్చి చెప్పారు. అయినా, భారతదేశం కన్న అతి సన్నిహితం, నాటో సైనిక కూటమిలోనూ భాగస్వాములు అయిన యూరోపియన్ యూనియన్, కెనడాలనే మినహాయించని ట్రంప్ మనకు ఏవో మినహాయింపులు ఇవ్వవచ్చుననే ఆశాభావమే ఒక దురాశ అనాలి.అప్పటికీ ఎవరికి ఏవైనా భ్రమలు ఉంటే, ఈ ప్రకటనతో తీరిపోయి ఉండాలి. ట్రంప్ చెప్పిన మాటలను ఒకసారి యథాతథంగా గమనించండి: "ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇండియా మాకు మిత్రదేశమే అయినా ఇరువరి మధ్య గల వాణిజ్యం స్వల్పమే. అందుకు కారణం ఇతర దేశాల నుంచి దిగుమతిలపై వారి సుంకాలు చాలా ఎక్కువ. ప్రపంచంలోనే ఎక్కువ సుంకాలు వేసే దేశాలలో ఇండియా ఒకటి. అంతేగాక, సుంకాలతో సంబంధం లేకుండా రకరకాల దిగుమతి ఆంక్షలు విపరీతంగా ఉంటాయి. అదిగాక, తమ ఆయుధాలలో ఎక్కువభాగం రష్యా నుంచి ఖరీదు చేస్తారు. చమురును రష్యా నుంచి భారీగా ఖరీదు చేసే రెండు దేశాలలో చైనాతోపాటు ఇండియా కూడా ఉంది. ఇదంతా, ఉక్రెయిన్‌లో హత్యాకాండ ఆగాలని అందరూ భావిస్తున్న సమయంలో జరుగుతున్నది. ఇవేవీ మంచి పనుల కావు.అందువల్ల భారతదేశం ఆగస్టు 1 నుంచి 25 శాతం సుంకాలు చెల్లిస్తుంది. అదిగాక, రష్యా నుంచి ఆయుధాలు, చమురు కొనుగోలు చేస్తున్నందుకు పెనాల్టీలు కూడా ఉంటాయి'. విశేషం ఏమంటే, ఇండియా అమెరికా కలిసి శ్రీహరికోట నుంచి ఒక ముఖ్యమైన ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజునే ట్రంప్ ప్రకటన వార్తలు వెలువడ్డాయి. ట్రంప్ ఈ విధమైన చర్యలపట్ల ఆశ్చర్యం కలగటం ఎప్పుడో ఆగిపోయింది

# ఏపీ పోలీసుల మెరుపు ఆపరేషన్
## అంతర్జాతీయ సైబర్ మాఫియా అరెస్ట్




**అనంతపురం:** దేశ సరిహద్దులు దాటి సైబర్ నేరగాళ్లను అనంతపురం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. కాంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్‌లని ఆపరేట్ చేస్తున్న నేరగాళ్లను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు అనంతపురం ఎస్పీ జగదీష్ శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. రాయదుర్గంకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అకౌంట్ నుంచి రూ.1.74కోట్లు సైబర్ నేరగాళ్లు కాజేశారని ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టామని తెలిపారు అనంతపురం ఎస్పీ జగదీష్.ఢిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి సైబర్ క్రిమినల్స్ డబ్బు మార్పిడి చేశారని అనంతపురం ఎస్పీ జగదీష్ అన్నారు. ఈ కేస్‌ను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టామని చెప్పుకొచ్చారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుమంది సైబర్ నేరగాళ్లని అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల దగ్గరి నుంచి 8 సెల్‌ఫోన్‌లు, కారు, 20 ఏటీఎం కార్డ్స్, 15 సిమ్ కార్డ్స్, 5 బ్యాంక్ పాస్ బుక్కులు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రియే ٨ట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి డబ్బులు వెళ్లినట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. క్రిప్టో కరెన్సీ ద్వా రా పైసలను దేశం దాటించేందుకు సైబర్ క్రిమినల్స్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాం బోడి యా దేశం నుంచి నేరగాళ్లు మొత్తం నెట్‌వర్క్‌ని ఆపరేట్ చేస్తున్నారని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు.

# ఆగస్ట్ 10 నుంచి ఏపీ సచివాలయంలో నో ప్లాస్టిక్ బాటిల్స్

**అమరావతి:** : ప్లాస్టిక్ అనేది మానవాళి జీవితంలో భాగమైంది అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఈ ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న జనాలు ప్లాస్టిక్ వాడటం మాత్రం మానడం లేదు. దానికి కారణం మనం ప్లాస్టిక్‌కు అలవాటు పడిపోవడమే. అయితే.. ఈ ప్లాస్టిక్ నిషేధంపై ఏపీ ప్రభుత్వం తనదైన రీతిలో కొత్త కార్యచరణ మొదలుపెట్టింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న తీరులో ప్లాస్టిక్ నిషేధాన్ని ఏపీ సచివాలయం నుంచి ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ఆగస్ట్ 10 నుంచి ప్లాస్టిక్ బాటిళ్ల నిషేధాన్ని విధించింది. ఒక్కో స్టీల్ వాటర్ బాటిల్ సచివాలయంలోని




ఉద్యోగులందరికి ఇస్తామని ప్రకటించింది. అన్ని శాఖలకు రీ యూజబుల్ బాటిళ్లు అందిస్తామని తెలిపింది. సచివాలయానికి ఎవరు కూడా బయట నుంచి వాటర్ బాటిళ్లు తేకూడదని స్పష్టం చేసింది.గతంలో సీఎం చంద్రబాబు సే నో..టు ప్లాస్టిక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ఏపీలోని ముఖ్య నగరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్నది. అయితే ఈ కార్యక్రమం పూర్తిగా కార్యరూపం దాల్చకపోవడంతో సే నో..టు ప్లాస్టిక్ అనేది కేవలం నినాదంగానే మిగిలిపోయింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించాలన్న ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. కాగా, ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ బాటిళ్లను నిషేధిస్తూ.. తీసుకున్న నిర్ణయం చూస్తుంటే మరోసారి ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తా: సీఎం చంద్రబాబు

**కడప:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు చంద్రబాబు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని నిలదీశారు సీఎం చంద్రబాబు.జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కడప జిల్లా జమ్మలమడుగులో



సీఎం చంద్రబాబు ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో పెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు.ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, బంగారు మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు

# సైబర్ ముఠా చేతుల్లో తెలుగు యువకులు
## డిప్యూటీ సీఎం పవన్‌కు విజ్ఞప్తి



**అమరావతి:** ఉద్యోగాల కోసం థాయ్‌లాండ్ వెళ్లిన తెలుగు యువకులకు ఊహించని షాక్ తగిలింది. సైబర్ నేరగాళ్లు వారిని నమ్మించి మోసం చేశారు. ఉద్యోగాలంటూ తీసుకెళ్లి సైబర్ నేరాలకు పాల్పడాలంటూ వేధిస్తున్నారు. వారి ఆదేశాలను తిరస్కరించినా, ఎదురు ప్రశ్నించినా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. రోజుకు 16 నుంచి 20 గంటల పాటు పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఆడవాళ్ల గొంతుతో సైబర్ నేరాలకు పాల్పడాలంటూ ఆదేశాలు ఇచ్చారు. ఇంగ్లీష్ రాదు, చాటింగ్ చేయలేమని చెప్పిన ఓ యువకుడిపై ఇనుప హాకీ స్టిక్‌తో దాడి చేశారు.విచక్షణా రహింతంగా కొట్టారు. సైబర్ ముఠా నుంచి పారిపోలేని పరిస్థితిలో వారంతా బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమను కాపాడాలంటూ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీడియో సందేశం పంపారు. ఆ వీడియోలో తమ బాధనంతా చెప్పుకున్నారు. 'అన్నా నువ్వే మమ్మల్ని కాపాడాలి' అంటూ ప్రాధేయపడ్డారు. తమను సురక్షితంగా కుటుంబసభ్యుల దగ్గరకు చేర్చాలని కోరారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# దేశం విడిచి ఎక్కడికీ పారిపోను బెయిల్ ఇవ్వండి
## ఏసీబి కోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి రిక్వెస్ట్

**అమరావతి:** నేను ఎలాంటి స్కామ్ చేయలేదు.. ఏపీ లిక్కర్ స్కామ్ అనేది అక్రమ కేసు అని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని.. బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టును విజ్ఞప్తి చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసు విచారణ సందర్భంగా ' నేను మూడుసార్లు ఎంపీగా పనిచేశా.. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్నాను.. నేను ఎలాంటి స్కాం చేయలేదు.' అని ఎంపీ మిథున్ రెడ్డి ఏసీబీ కోర్టు ముందు తెలిపారు. ఇది అక్రమ కేసు అని పేర్కొన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కాగా, ఏపీ లిక్కర్ స్కాంలో ఇప్పటివరకు 12 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి రిమాండ్ నేటితో ముగియడంతో విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన న్యాయస్థానం.. నిందితుల



రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించింది. ఈ నెల 13వ తేదీ వరకు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపింది.ఇదిలా ఉంటే వైసీపీ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 19వ తేదీన ఆయనను విజయవాడలోని కార్యాలయంలో దాదాపు ఏడు గంటల పాటు సిట్ అధికారులు విచారణ జరిపారు. అనంతరం రాత్రి సమయంలో ఆయన్ను అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. అప్పుడు ఆగస్టు 1 దాకా రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ రిమాండ్‌ను 13వ తేదీ దాకా పొడిగించింది.

# రాజమండ్రి జైల్లో డ్రోన్ కలకలం
## పోలీసులు అలర్ట




**రాజమండ్రి:** రాజమండ్రి సెంట్రల్ జైలుపై డ్రోన్ కలకలం సృష్టించిం ది. సెంట్రల్ జైలు సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్ నుంచి గుర్తు తెలియని వ్యక్తి డ్రోన్ ఎగురవేశారు. సెంట్రల్ జైలు ఆవరణలోకి డ్రోన్ రావడంతో పోలీసులకు జైలు సూపరిటెండెంట్ రాహుల్ ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇక్కడి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న నేపథ్యంలో డ్రోన్ ఎగురవే యటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. డ్రోన్ ఎగురవేసిన సంఘటనపై సీరియస్‌గా స్పందించారు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్. ఎస్పీ ఆదేశాలతో డ్రోన్ ఎగురవేసిన వ్యక్తిని గుర్తించారు పోలీసులు. చిన్న పిల్లోడు ఆడుకునేందుకు టాయ్ లాంటి డ్రోన్‌ను ఎగురవేసినట్లుగా గుర్తించారు పోలీసులు. సంబంధిత వ్యక్తిపై రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఫామ్‌హౌస్ అందులో దొరికిన రూ.11కోట్లతో నాకు సంబంధం
## లేదు ఏసీబీ కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న రాజ్ కేసిరెడ్డి

**హైదరాబాద్ :** ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి తెలిపారు. ఎక్కడో దొరికిన డబ్బును లిక్కర్ డబ్బులని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముందు రాజ్ కేసిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్ల డబ్బు గురించి రాజ్ కేసిరెడ్డి వివరించారు. ఎక్కడ డబ్బులు దొరికినా అవి లిక్కర్ డబ్బులేనని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సిట్ అధికారులు కావాలనే ఆ డబ్బు తనదేనని అబద్ధం చెబుతున్నారని తెలిపారు. 2024 జూన్‌లో ఆ డబ్బును వరుణ్‌కు ఇచ్చినట్లు సిట్ అధికారులు చెబుతున్నారని తెలిపారు. నా చేత్తో నేనే ఆ డబ్బును ఇచ్చానని చెబుతున్నారని.. ఆ డబ్బులపై



వేలిముద్రలను చెక్ చేయాలని కోరారు. ఆ నోట్లు ఆర్బీఐ ఎప్పుడు ముద్రించిందో తనిఖీ చేయాలన్నారు. ఆ నోట్లపై నంబర్లను రికార్డు చేయాలని కోరారు.తాను పుట్టకముందు ఉన్న ఆస్తులను కూడా తన బినామీలుగా చూపిస్తున్నారని రాజ్ కేసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన వయస్సు 43 ఏళ్లు అని.. కానీ45 ఏళ్ల కిందటి ఫామ్ హౌస్‌కు తాను బినామీ అని చూపిస్తున్నారని అన్నారు. నేను పుట్టకముందే నాకు బినామీ ఆస్తులుంటాయా ? అని ప్రశ్నించారు. ఏళ్ల కిందట వారసత్వంగా వచ్చిన ఆస్తులను కూడా అటాచ్ చేశారని తెలిపారు. వారసత్వ ఆస్తులను కూడా లిక్కర్ డబ్బులతో కొన్నట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. తన బెయిల్‌ను అడ్డుకోవడానికి అబద్దాలు చెబుతున్నారని చెప్పారు. రాజ్ కేసిరెడ్డి వాంగ్మూలం విన్న ఏసీబీ న్యాయమూర్తి.. సీజ్ చేసిన డబ్బులను ఫొటోగ్రాఫ్ తీయాలని ఆదేశించారు. అనంతరం నిందితుల రిమాండ్‌ను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో క్షుద్ర పూజల కలకలం




**విశాఖ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. విశాఖలోని సృష్టి ఫెర్టిలిటీ భవనంలో క్షుద్ర పూజలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిర్మాణ దశలో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్ భవనంలో క్షుద్ర పూజలు చేసినట్లు ఆధారాలు దొరికాయి. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను నిర్మాణ దశలో ఉన్న ఓ భవనంలో 5,6 ఫ్లోర్లలో కొనసాగిస్తున్నారు.అయితే.. అదే భవనం మొదటి అంతస్తులో హోమం జరిగినట్లు ఆధారాలు గుర్తించారుపోలీసులు. క్షుద్రపూజలు ఎవరూ చేశారనే కోణంలో విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. మొదటి అంతస్తులు పూజలు ఎవరు చేశారు..? ఎందుకు చేశారు..? సృష్టి సిబ్బంది చేశారా..? అనే సందేహాలు అధికారులను రేకెత్తిస్తున్నాయి.కాగా, ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్కేసులో డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ ఆమెను గోపాలపురం పోలీసులు కస్టడీకి తీసుకోనున్నారు. ఇవాల్టి నుంచి ఐదు రోజుల పాటు నమ్రతను విచారించనున్నారు. ప్రస్తుతం నమ్రత హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్నారు. ఆమెను జైలు నుంచి కస్టడీకి తీసుకోనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తో పాటు పలు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో) సరోగసి మాటున శిశశివుల విక్రయాలు జరిపినట్లు నిర్ధారణ కావడంతో డాక్టర్ నమ్రతను పోలీసును అరెస్ట్ చేశారు.

# తొందరలోనే జైలుకెళ్లాలి సూట్‌కేసు రెడీ
## చేస్కో జగన్‌కు పరిటాల సునీత కౌంటర్

**నెల్లూరు :** నెల్లూరులో పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపడ్డారు. చంద్రబాబు బావిలో దూకడం కాదు.. నువ్వు నీళ్లు లేని బావిలో పడ్డా.. నువ్వు చేసిన పాపాలు పోవంటూ విమర్శించారు. నువ్వు చేసిన అక్రమాలకు తొందరలోనే జైలుకు వెళ్లాల్సి ఉంటుంది.. సూట్‌కేసు రెడీ చేసుకో అంటూ సూచించారు.రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం.. సీఎం చంద్రబాబు మీద జగన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ప్రకాశ్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తొస్తున్నారని విమర్శించారు.మండలం పాపంపేట పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ ఆయన



చనిపోయి ఇరవై ఏండ్లు అవుతుందని.. ఇంకా ఆయనంటే మీకు భయం పోలేదా అని ఎద్దేవా చేశారు. పరిటాల రవి పేరు ఉచ్ఛరించకుండా ప్రకాశ్ రెడ్డి సమావేశాలే ఉండటం లేదని విమర్శించారు.పరిటాల రవి హత్యలు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఎందుకు నిరూపి ంచలేకపోయావని ప్రకాశ్ రెడ్డిని సునీత ప్రశ్నించారు. నిత్యం ఇలాంటి అబద్ధాలతో కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడుతున్నావని మండిపడ్డారు. చిన్న కేసు ఉంటేనే అడ్రస్ లేకుండా పోతావు.. నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడతావమని మండిపడ్డారు. ఈ 45 రోజులు ఎక్కడ దాక్కున్నావని నిలదీశారు. పరిటాలరవి కుటుంబం మరోసారిమాట్లాడి హెచ్చరించారు

# జిల్లేడు చౌదరిగుడ రెడ్ హిల్స్ వెంచర్ బాధితుల ఆందోళన

- అధికారులారా ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి
- మాకు అన్యాయం చేయొద్దు
- షాద్ నగర్ లో బాధితుల ధర్నా




షాద్ నగర్ ఆగస్ట్ 01:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరి గూడెం మండలం లాల్ పహాడ్ వద్ద గత 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వెంచర్ పై అధికారులు విధించిన స్టేటస్కో నిర్ణయం సముచితం కాదని వెంటనే నిబంధనను ఎత్తివేసి పేదలు కొనుక్కున్న ఇళ్ల స్థలాలకు అనుమతి ఇవ్వాలని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు మిట్టె బాలరాజ్ వీరయ్య రమేష్ జంగమ్మ మల్లమ్మ వీరమని కృష్ణయ్య నర్సింలు పుష్పమ్మ గోపాల్ చంద్రశేఖర్ మహేందర్ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్ ద్వారా ప్లాట్లను కొన్నామని అయితే కొంతమంది దీనిపై దౌర్జన్యం చేసి తమకు ఇండ్ల స్థలాల్లో నిర్మాణాలు జరగకుండా అన్ని విధాలు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో తమ స్థలాలను యంత్రాల ద్వారా చదును చేయించారని అప్పట్లో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా కేసులు కూడా కొంతమంది పై నమోదయ్యాయని తెలిపారు. అయితే గతంలో మూడు పర్యాయాలు కోర్టులో ప్రతివాదులు కేసులు వేసినప్పటికీ అవి వీగిపోయాయని మళ్లీ మరో కేసు వేసి కాలయాపన చేస్తున్నారని దాని అడ్డంగా పెట్టుకుని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ఏకపక్షంగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా స్టేటస్కో విధించారని ఆరోపించారు. పద్మారం ప్రాంతంలో డ్యాం నిర్మాణం జరిగితే తమ ఇల్లు మునుగుతాయని అప్పట్లో భూములు అన్ని అపో సపోజ్ చేసి లాల్పహాడ్ వద్ద రెడ్ హిల్స్ వెంచర్లో ఇండ్ల స్థలాలు కొన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని వివాదం చేసి అధికారులు తమాషా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వినాయకుడు తమ ఇండ్ల స్థలాల హద్దులను చెరిపేసి ఆజమాయిషి చలాయించారని ప్రస్తుతం వారే ఇదంతా కుట నడుపుతున్నారని అధికారులు వారి మాటలు పట్టించుకోని తమకు ఇండ్ల నిర్మాణాలు చేసుకోకుండా నిబంధనలు విధించారని వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా జీ బ్రహ్మేంద్రరావు పుట్టినరోజు,

# పదవి విరమణ వేడుకలు





కూకట్ పల్లి ఆగస్టు 1 బ్రహ్మేంద్రరావు డి.ఈ/డి.పి.ఈ సికింద్రాబాద్, తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు పుట్టినరోజు మరియు పదవీ విరమణ సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో వారి కార్యాలయం నుంచి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి జీ బ్రహ్మేంద్రరావు కుటుంబ సభ్యులు, బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ అధ్యక్షులు కొండపాక కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, ప్రేమ్, వెంకటేష్ కూకట్పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్ మరియు వారి మిత్రుమండలి, పి ఎల్ ప్రసాద్, బుల్లెట్ రవి, రవీందర్, రూబిన్, హరికుమార్, సత్య, అర్జున్, శంకర్ నాయుడు, భాను, ప్రవీణ్, మారుతి సాగర్, అనిల్ యాదవ్, ప్రసాద్ గౌడ్, రాధికా గౌడ్, కిషోర్, శంకర్, మహేష్, గోపి జయనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, వారి మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య ఘనంగా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువులతో సత్కరించి పూల దండలు ను వేసి బ్యాండ్ మేళం మధ్య టపాసులు కాలుస్తూ ఘనంగా సత్కరించి ఊరేగింపుని వారి ఇంటి దగ్గరికి తీసుకువెళ్లారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఇది పేదల ప్రజా ప్రభుత్వం.
- రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.



నారాయణపేట్ జిల్లా / పేదలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు మంజూరు చేశారని, మళ్ళీ ఇన్నేళ్లకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకు అతీతంగా ఇస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కేవలం అర్హత ను, పేదరికాన్ని మాత్రమే చూస్తుందని, ముఖాలు చూసి బొట్టు పెట్టే రకం తాము కాదని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఉట్కూర్ మండలానికి మంజూరైన 1261కొత్త రేషన్ కార్డులు, 122 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లతో పాటు మండలానికి చెందిన 14 మంది భూ నిర్వాసితులకు 50 లక్షల నష్టపరిహారం చెక్కులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఉట్కూర్ మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. గత పాలకులు ఉట్కూర్ కు సాగు నీరు తీసుకు వస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉట్కూర్ మండలానికి రూ.25 కోట్ల నిధులతో 500 ఇండ్లు మంజూరు చేశానని, అవి తొందరగా పూర్తి చేసుకుంటే అదనంగా మరో 500 ఇండ్లు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇండ్ల మంజూరు, నిర్మాణ విషయంలో ఎవరైనా ఒక్క పైసా అడిగినా నేరుగా తనకు ఫోన్ చేయాలన్నారు. అలాగే ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అర్హత కలిగిన వారు ఉంటే మరో 1000 రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. పేదల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే అయ్యానని, ఎమ్మెల్యే అంటే కొమ్ములు ఉండవని చెప్పారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల కు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ఎమ్మెల్యే బాధ్యత అన్నారు. గేట్ల ముందు నిలబెట్టే సంస్కృతి పోయిందన్నారు. ఈ ప్రాంతం గురించి ఆలోచించాలి అన్నారు. బీడు వారిన ఈ ప్రాంతం జీవో 69 ద్వారా 39 వేల ఎకరాలకు అందించే సాగునీటితో పచ్చగా మారుతుందని, ప్రస్తుతం ఉట్కూర్ పేదలు ఇతర ప్రాంతాలకు కూలీ పనికి వెళ్తున్నారని, ఎత్తిపోతల పథకం పూర్తయితే ఇతర రాష్ట్రాల నుంచి ఉట్కూర్ కు కూలీలు వలస వస్తారన్నారు. దేశంలో 28 రాష్ట్రాలలో రేషన్ కార్డుల కు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుంటే కేవలం మన రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి వరి వేస్తే ఉరి కాదు సిరి అని చెప్పి సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు అదనంగా 500 బోనస్ ఇచ్చి రైతులతో వరి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఒక్క మక్తల్ నియోజకవర్గంలోనే రూ.39 కోట్ల రూపాయలు బోనస్ ను రైతులకు అందజేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే రూ.363 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఉట్కూర్ మండలంలో నెలకు ఉచిత విద్యుత్ బిల్లులు రూ. 40 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని చెప్పారు. ప్రభుత్వం ఇంత చేస్తున్నా తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చేసింది ప్రజలకు చెప్పక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పుడు మండలానికి ఇస్తున్న కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు 5045 మందికి ఒకరికి 6 కిలోల చొప్పున ఇచ్చే 30,624 కిలోల సన్న బియ్యం పంపిణీకి నెలకు ప్రభుత్వం రూ.కోటి 40 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. మహిళా సంఘాలకు 20 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. అలాగే మహిళా సమాఖ్య సంఘానికి 30 లక్షల ఇచ్చి సంఘం తరపున 6 లక్షలు చెల్లిస్తే రూ.36 లక్షలతో బస్సును కొని ఇచ్చి, ఆ బస్సును ఆర్టీసీ కి అద్దెకివ్వడం ద్వారా ఆ మహిళా సంఘానికి నెలకు 2.10 లక్షల ఆదాయం సమకూరుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి గా మహిళా సంఘానికి పెట్రోల్ బంక్ ను నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య కు కేటాయించగా, నారాయణపేట సింగారం చౌరస్తాలో పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నారన్నారు. మండలానికి ఓ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు రాలేదన్నారు. ఇన్నేళ్లు ఉట్కూర్ ను మరచిన నాయకులు, ఇప్పుడు తాను అభివృద్ధి చేస్తుంటే ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. తాను బీద కుటుంబం నుంచి వచ్చిన నాయకుడిని అని, పేదల బాధలేంటో తెలిసిన వాడిని అన్నారు. తాను ఆలస్యంగా వచ్చినందుకు కోపం వచ్చి ఉంటుందని, కానీ కోపం కంటే కోపన్ కార్డు ముఖ్యమని మంత్రి చమత్కరించారు, ఎందుకు తిడుతున్నారో చెప్పి తిట్టాలని, తాను ఓపిగ్గా నిలబడి సమాధానం ఇస్తానని, అప్పుడే అన్ని కావని, ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని ఆయన తెలిపారు. ఉట్కూర్ మండల ప్రజలు ఇన్నేళ్లు పడ్డ బాధ చాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి,అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్రనాయక్,ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహముతుల్లా, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, డీ ఎస్ ఓ బాలరాజ్, ఇంచార్జీ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ ధనుంజయ్ గౌడ్, తహసిల్దార్ సింధూజ, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం



నారాయణపేట్ జిల్లా / నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న దామర గిద్ద మండలం లింగ రెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి ఇవాళ తమ చెక్కులను తీసుకోవడం జరిగిందనీ ఆర్డీవో రామచంద్రనాయక్ తెలిపారు. లింగారెడ్డిపల్లిలో 1.33 ఎకరాలలో11 మంది రైతులకు రూ.26,27,364 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందని అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి కి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఇట్టి కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి , మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ,, ఇదప్ప అలగే శ్రీనివాస్ ఎమ్మెల్యేవ్యక్తిగత సహాయకులు మరియు పేట యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ రంజిత్ కుమ్మరి శ్రీనివాస్ మెయిన్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విడుతలో 54

# బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెంబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -%శ×% విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ %శ×% విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -%శ×% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ -%శ×% లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది బీజేపీ

# జిల్లా ప్రధాన కార్యదర్శి యం.భాస్కర్



ఉట్కూర్ మండలం / బిజెపి ఊట్కూరు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన పత్రిక సమావేశం ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో అర్హులకు మాత్రమే ఇండ్లు కేటాయించాలని, మొదటి విడతలో కేటాయింపు చేసిన ఇండ్లలో మండలంలోని చాలా గ్రామాలలో అధిక భూమి ఉండి ఇండ్లు ఉన్నవాళ్లు కూడా ఇండ్లు కేటాయించడం జరిగింది. ఇప్పటికైనా అనర్హుల జాబితాను తొలగించి పార్టీలతీతంగా ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఇందిరమ్మ ఇండ్లపై ఉద్యమం చేయాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా రూపాయలు160000 %చీ=జు+టా% ద్వారా రూపాయలు 38000 స్వచ్ఛభారత్ మిషన్ టాయిలెట్ నిర్మాణం కోసం రూపాయలు 12000 ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించడం జరుగుతుంది.రెండో విడతలో పార్టీలకతీతంగా ఎమ్మెల్యే గారు మండలంలోని అన్ని గ్రామాలకు ఇండ్లు కేటాయించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి డి హనుమంతు జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్ సీనియర్ నాయకులు ఆశప్ప మాజీ మండల అధ్యక్షులు జీ. రమేష్ గారు మరియు సీనియర్ నాయకులు వెంకటయ్య రోష్ణప్ప ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ సింగరేణి కార్మికుడికి అధికారుల కార్మిక సంఘాల, సహెూద్యోగుల, బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఘన సన్మానం



మణుగూరు : మణుగూరు ఏరియా ఓసి-2 రిలే సి స్పెషల్ గ్రేడ్ షావెల్ ఆపరేటర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన గోశిక కుమారస్వామి మణి దంపతులను పీవీ కాలనీ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో అధికారులు ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, టీబీజీకేఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్ ,ఐ ఎఫ్ టి యు మరియు సహెూద్యోగులు బంధుమిత్రుల ఆధ్వర్యంలో శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఓసి-2 మేనేజర్ కే సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ షావెల్ ఆపరేటర్ గా పనిలో అంకితభావంతో, తోటి ఉద్యోగులతో స్నేహభావంతో పాటు సింగరేణి క్రీడాకారునిగా (వెయిట్ లిఫ్టర్) రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బహుమతులు సాధించి సింగరేణి ప్రతిష్టను ఇనుమడింపజేసిన కుమారస్వామి సేవలు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు అనంతరం కుమారస్వామి విశ్రాంత జీవితం ఆనందమయం కావాలి ఆకాంక్షిస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి- 2 అడిషనల్ మేనేజర్ రిలే సి ఇన్ చార్జ్ భూక్య భా%శీ%గ్య, ఇంజనీర్ శంకర్ కార్మిక సంఘాల నాయకులు వై రాంగోపాల్, వత్సవాయి కృష్ణంరాజు, వి ప్రభాకర్ రావు, యస్ డి నా సర్ పాషా,మేకల ఈశ్వర్, ఎస్ గట్టయ్య, ఎస్ కుమారస్వామి, జానకి ప్రసాద్,షేక్ అబ్దుల్ రవూఫ్, సిహెచ్ రెడ్డి, వి సుదర్శన్ రావు,వై బుచ్చిరెడ్డి, టంగుటూరి శ్రీనివాస్, కోటపాటి సత్యనారాయణ, కోటి, ఆపరేటర్లు కే బాబూలాల్, మహి వికేందర్, కేశవ స్వామి, ఊకే సమ్మయ్య, శ్రీనివాస్, జనార్ధన్, ఇసాక్, జానీ, ఆకుల కృష్ణారావు, గంగయ్య, ఏ లక్ష్మీనారాయణ, ప్రతాప్ రెడ్డి, అర్జున్ రావు,, యాకయ్య, జానీ ఐ శంకర్, ఈశ్వరయ్య, కుత్బుద్దీన్, ఎం నాగరాజు, సుధాకర్,రాజేంద్రప్రసాద్, తాజుద్దీన్ శాంతయ్య, నిర్మల్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు

**- కార్పోరేటర్ కొలుకుల జగన్**
**- మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పోరేటర్**

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు. చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల హృదయంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్

**- బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01 :**125 – గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ ని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ భద్రత ఆన్లైన్ మోసాలపై అవగాహన

**-ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి సమాచారం ఇవ్వండి**
**-షీ టీం మెంబర్ స్నేహలత**

**(గోదావరిఖని) ఆగస్టు 1 :**
రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో గోదావరిఖని, లోని ఉషోదయ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్నపూర్ణ దేవి ఆలయం లో ప్రత్యేక పూజ

## సామూహిక అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న

**బిజెపి నాయకులు**
**గాజుల రామారం కార్పొరేటర్**



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01**
:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో మాత యోగా అన్నపూర్ణ దేవి ఆలయం లో యోగా చార్య దేవాలయ వ్యవస్థాప కులు జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని సామూహిక అన్న సంతర్పణ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# పెళ్లిరోజున పుణ్య కార్యక్రమం

**- నిరుపేద గర్భిణీ స్త్రీల కి నీడ దాత కరణ్ లావణ్య పోషకాహారం అందజేత**



**(గోదావరిఖని) ఆగస్టు 1 :**
నీడ దాత యూనియన్ బ్యాంక్ ఉద్యోగి ఎస్ కరన్ లావణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా . స్థానిక ఇంద్రనగర్ కాలనీకి చెందిన ఇద్దరు నిరుపేద గర్భిణీ స్త్రీలకు ఊర్వశి, సవంతలకి నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చేతుల మీదగా పోషకహర%శీ%, పండ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు కరణ్ మరియు వారి ఆప్తుల సహాయంతో 11 మంది నిరుపేద గర్భిణీలకు ప్రతినెల నీడ సంస్థ పోషకాహారం అందించి పండంటి ఆరోగ్యంవంతమైన బిడ్డలకు జన్మనివ్వడంలో వారి ముందు చూపు ఉందని తెలిపారు. ఇప్పుడు12 వ గర్భిణీ స్త్రీ ఇంద్రనగర్ అంగన్వాడీ 2 కీ చెందిన సవంత ఆరు నెలల గర్భిణి కరన్ లావణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా దత్తత తీసుకొని పోషకహార%శీ%, పండ్లు అందించామని ప్రతినెల పోషకాహారం డెలివరీ అయ్యే వరకు అందిస్తామని తెలిపారు. దీనికి పూర్తి సహకారం కరణ్ అందిస్తారని అలాగే పెళ్లిరోజు సందర్భంగా ఊర్వశికి కూడా ఈ నెల పోషకాహారం అందించడం జరిగిందని తెలిపారు. కరెంట్ లావణ్య దంపతులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు

## ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శారద, గుర్రం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

**-టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్.**

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 01:**గౌడ కులస్తుల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరిజిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆలేరు మండలం లోని అన్ని గ్రామాల గౌడ కుల సంఘాలు కలిసి పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా గౌడ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ళు గీత వృత్తి ఆధారపడి జీవిస్తున్నటువంటి పది లక్షల కార్మికులకు గీతా కార్మికులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ గౌడ సమస్యలను గౌడ మంత్రికి,సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. గౌడ కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటూ, మరణించిన గీతా కార్మికులకు 12 కోట్ల 10 లక్షల రూపాయల బకాయి ఎక్స్గ్రేషియ ను వారి కుటుంబాలకు అందేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గ్రామాలలో కాటమయ్య రక్షణ కిట్లు అందకపోవడం వల్ల గీతా కార్మికులకు తరచూ ప్రమాదాలకు బలిగొంటున్నారు. అలాంటి వారి కుటుంబాలకు, వాడి పిల్లల చదువులకు భీమా సౌకర్యం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్తాన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుల, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మోరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లె శ్రీనివాస్ గౌడ్ కి రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి రావడం మా గౌడ కులస్తులందరి హర్షనీయం. గీతా కార్మికులుఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరంచడం కోసం ముందుగా నిలబడి అందరికీ సహాయ సహకారాలు అందించాలని,అలాగే గత ప్రభుత్వాలు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చారు. అందులో మద్యం దుకాణాలలో 15% రిజర్వేషన్ కల్పిస్తున్న ఫలాలు గీతా కార్మికులకు అందడం లేదు. అవి పోటీ ఉండడం వల్ల మళ్ళీ లిక్కర్ మాఫియా కే చెందుతున్నాయి. కావునపూర్తి రిజర్వేషన్లు పోటీ లేకుండా మండల సొసైటీలకు ఇచ్చినట్లయితే వారి ఫలాలు కుటుంబాలకు అందుతుందన్నారు.



**- మంత్రుల పర్యటన విజయవంతం చేయండి -పార్టీ శ్రేణులను సమీక్షించిన మనాలి ఠాకూర్**



**(గోదావరిఖని) ఆగస్టు 1 :**అంతర్గాం మండలం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సమీకరించి మురుమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం ఇతర అభివృద్ధి పనుల సభ రాష్ట్ర మంత్రులు ఆగస్టు 3 ఆదివారం రోజున జరుగుతున్న సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులను హితో పలికారు,అంతర్గాం మండల కేంద్రంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మన ప్రాంత రైతుల కొరకు ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తూ అదేవిధంగా మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినటువంటి అభివృద్ధి పనుల ప్రారంభం కొరకై పలువురు మంత్రులను ఆహ్వానించి పెద్ద సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సభను విజయవంతం చేయాలని ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణి

**-కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.**

**యాదాద్రి భువనగిరి,ఆగస్టు, 01**యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోకొలనుపాక రోడ్ లోని ఒకటవ వార్డులో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన శాగ లక్ష్మి, దోనకొండ నర్సు బాయి కుటుంబాలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్, పార్టీ నాయకులు ఆలేరు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి. దోనకొండ కృష్ణ. ద్వారపు శంకర్.కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కమిటీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎండి. బాబా,కాసుల భాస్కర్, యాదగిరి,చింటూ,మధు, శివ,సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

**- రైతులకు అవసరం మేరకు మాత్రమే తీసుకువెళ్ళాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

పెబ్బేరు, అగస్టు 01 : పెబ్బేరు వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వాలు ఉన్నాయి కాబట్టి రైతులకు ప్రస్తుతం అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కొనుక్కోవాలని కలెక్టర్ సూచించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని కిసాన్ జంక్షన్ ఫర్టిలైజర్ షాపు, శ్రీరంగాపూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం కార్యాలయం, గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు, నిలువలను, షాపు గోదాములో ఉన్న నిలువలను, పరిశీలించారు. యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు.



యూరియా 45 కిలోల బస్తాలు రూ. 266 చొప్పున, నానో యూరియా డబ్బా కు రూ. 265 చొప్పున అమ్ముతున్నట్లు ఫర్టిలైజర్ దుకాణం,దారు, వివరించారు. స్పందించిన కలెక్టర్ ఎరువులు యం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు ఉంటాయని చెప్పారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని అవసరానికి మించి ఇచ్చి కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పిం చాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశిం ఎరువుల దుకా ణాలను మండల వ్యవసాయ అధికారులు, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయ ట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్ప రస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

# తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



పెబ్బేరు, అగస్టు 01 ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు. తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్న ప్పుడు పాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమోచూపించా రు. తల్లిపాల వల్లకలిగే, ప్రయోజనాలను మహిళలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి,డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ





**- సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది**

**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

పెబ్బేరు, అగస్టు 01

వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సహర గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు, ఇవ్వలేకపోయా రని విమర్శించారు. పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు%% చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవ డంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంత మందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధిచేకూరుస్తామన్నారు. నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నా రు. పార్టీలకతీతంగా పారదర్శ కంగా అర్హులైన వారికి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి 5లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది.రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు.నిరుద్యోగ యువతకు 65 వేల ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. పెబ్బేరు మున్సిపాలి టీలో 545 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనిద్వారా 2200 మందికి లబ్ధిచేకురనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 32,942 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుం దన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరి కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేసి అమలు చేయడం జరుగుతుంది. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాద యాత్ర సందర్భంగా కులగణన చేయించాలి అనే సూచనలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 1.4 లక్షల మంది ఉద్యోగులతో కులగణన చేయించి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. బి.సి రిజర్వే షన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో డిల్లి వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒప్పిస్తామని, ఒక వేళ ఒప్పుకోకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు.ధరణినీ అడ్డం పెట్టుకొని గత పాలకులు రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తి అవుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో అన్నిప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేవిధంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కొత్త గోదాము, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు కార్డులు పొందిన వారు రేషన్ షాపులో మూడు నెలలబియ్యంతీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు మురళి,మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**-7 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు హామీ**



(గోదావరిఖని) ఆగస్టు 1 రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్ట్ డి ఎం ప్లాంట్ లో నరిశెట్టి శ్రీకాంత్( 39) కాంట్రాక్ట్ కార్మికుడు గుండెపోటు తో మృతి చెందాడు, శుక్రవారం ఉదయం ఎన్టీపీసీ డి ఎం ప్లాంట్లకు నరిశెట్టి శ్రీకాంత్ రోజువారీగా ఉదయం షిఫ్ట్ డ్యూటీ కి హాజరు కాగా 9 గంటల ప్రాంతంలో గుండె పోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఎన్టిపిసి పోలీసులు తెలిపారు, ఆన్ డ్యూటీ లో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికునికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎన్టీపీసీ యాజమాన్యం ను డిమాండ్ చేశారు, ఎక్స్ గ్రేషియా చెల్లించే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని తెలుపడంతో పోలీసుల సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఎన్ టి పి సి యాజమాన్యం, జేఏసీ కార్మిక సంఘాల నాయకులు, కాంట్రాక్టర్లతో సాయంత్రం వరకు చర్చలు జరపగా ఏడు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, 50 వేల రూపాయలు దహన సంస్కారాలకు, కుటుంబంలో ఇద్దరికీ పర్మినెంట్ లోకేషన్ ఉద్యోగాలు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందని జేఏసీ నాయకులు తెలిపారు, మృతదేహానకి పోస్టుమార్టం జరిపి కుటుంబ సభ్యులకు అప్పగించారు, చర్చల్లో చేసిన నాయకులు కౌశిక్ హరి, చిలుక శంకర్, భూమళ్ళ చందర్, నామ్ సాని శంకర్, లక్ష్మారెడ్డి రాయమల్లు కాంట్రాక్టర్లు ఏ బి సి రెడ్డి నారాయణ గాండ్ల శంకర్ ఎన్ టి పి సి హెచ్ ఆర్ అధికారులు, ప్రవీణ్ చౌదరి, ఏకే పాండే దీపక్ పాఠక్, తో పాటు చుక్కల శ్రీనివాస్ భాస్కర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులతో వెట్టి చాకిరీ చేస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం

**-బడి పిల్లలే పనిపిల్లలుగా మారుతున్న వైనం**

**-లక్ష్యాల్లో తల్లిదండ్రుల నుండి ఫీజులు వసులు చేసేది ఇందుకోసమేనా**



(గోదావరిఖని) ఆగస్టు 1

హంగులు ఆర్భాటాలతో తల్లిదండ్రులను ఆకర్షించే ప్రకటనలతో మీ పిల్లల భవితకు బంగారు బాటలు వేసే బాధ్యత మాది అని వారి చేత లక్షలల్లో కూడా అప్పులు చేయించి వారి పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చెర్పిస్తూ ఉంటే విద్యార్థులచే పాఠశాల పనులు చేయించుకుంటున్న దౌర్భాగ్య స్థితి గోదావరిఖని సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో కనిపిస్తుంది అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ అన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు బాగుండాలని ఒకే ఒక్క ఆలోచనతో కార్పొరేట్ పాఠశాలల మాటలను నమ్మి లక్ష్యాల్లో స్కూల్ ఫీజులు యూనిఫామ్, బుక్స్, ట్రాన్స్పోర్ట్ ఇలా వేటికి ఎంత కట్టమంటే అంత అప్పు చేసి కడుతుంటే వారి పిల్లలతోటే స్కూల్ ఆవరణలో వెట్టి చాకిరి చేపించుకోవటం దుర్మార్గమన్నారు. పిల్లల్ని వారి తల్లిదండ్రులు పంపించేది పాఠాలు నేర్చుకోవడానికా లేకుంటే పాఠశాల ఆవరణలో పనులు చేయడానికా యాజమాన్యం సమాధానం చెప్పాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. పాఠశాలకు సంబంధించి ఏ పనులున్నా కానీ కార్మికులను గాని పని వాళ్ళని పెట్టుకొని చేపియాలి కానీ పాఠాలు నేర్చుకునే పసిపిల్లలతోటి స్కూల్ ఫీజులు పాఠశాల ఆవరణ పనులు చేపియ్యడం ఏమిటని వాళ్ళు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పారిశ్రామిక ప్రాంతంలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న పూర్తిస్తాయిలో అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం ఎవరెన్ని ఫిర్యాదులు చేసిన మొక్కుబడిగా తనిఖీలు చేసి కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలకి వత్తాసు పలకడం పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతంలో మారిందని దీని ఫలితంగానే కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయరనే ధీమా తోటి విచ్చలవిడిగా వారు ఆడిందే ఆట పాడిందే పాట పెట్టిందే ఫీజులు అనే పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతం మారిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు సర్వత్ర తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తుంది. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకేరి పనులు చేయిస్తున్న సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలో పూర్తిస్థాయిలో అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై శాఖ పర్యమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# తూర్పు గూడెంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి, సత్యనారాయణ స్వామి వ్రతాలు





యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 01

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెంగ్రామంలోని అతి ప్రాచీన ఆలయం శ్రీ పార్వతి రాజరాజేశ్వరి దేవాలయంలో శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులతో శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మి వ్రతములు , సత్యనారాయణ స్వామి వ్రతములు ఆలయ అర్చకులు సూర్యం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందనలతో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ ధార్మిక పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పూజ కార్యక్రమాలు అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ మెజర్స్ స్వీట్స్ మొరంశెట్టి శ్రీనివాస్ నాగరాణి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వ్రతాలు అంగరంగ వైభవంగా జరగడం సంతోషకరమని హాజరైన భక్తులు తెలిపారు

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్**






కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01 :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి రెండు విల్లలు అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ బాచుపల్లి మండల తహసీల్దార్ ఎల్. పూల్ సింగ్ కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక ఐరా కన్వేక్షన్ ప్రక్కన వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పర్మిషన్ ను అక్కడి పత్రాలను చూపెడుతూ అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు. అని అన్నారు. నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. గతంలో సర్వే నెంబర్ - 90,94 లో ఇలానే చేశారు అని గుర్తు చేశారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటి స్థలనికి వెళ్లి పరిశీలించి పనులు నిలిపివేశము అన్నారు అని, కానీ నిన్న రాత్రి స్లబు పనులు జరిగాయి అని స్థానిక ప్రజలు అన్నారు అని గుర్తు చేశారు. కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాస్తగిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐ గడ్డం మల్లేష్ పుట్టినరోజు వేడుకలు

కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేణుక సొల్యూషన్స్ ప్రోపరేటర్ మునిగాలా రాజేశ్వర్ గౌడ్, అనుగల శివ కుమార్ ఏంటి కరప్షన్ ఫౌండేషన్. ఈ సందర్భంగా అనుగల శివ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ఆశీసులు వారికి ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అవిరోధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# విడాకులపై మౌనం వీడిన యజువేంద్ర చాహల్

## సూసైడ్ ఆలోచనలు వచ్చాయన్న క్రికెటర్



న్యూఢిల్లీ: భారత క్రికెటర్ యజువేంద్ర చాహల్. తన భార్య ధనశ్రీకి విడాకులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ దశలో సోషల్ మీడియాలో అందర్నీ అట్రాక్ట్ చేసిన ఆ జంట.. అయిదేళ్ల వివాహ బంధానికి బ్రేకప్ చెప్పింది. ఆ సమయంలో చాహల్ చీటింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు ఎలా తన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీశాయో అతను చెప్పాడు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని వెల్లడించాడు. చాహల్, ధనశ్రీలు 2020లో పెళ్లి చేసుకున్నారు. కానీ ఇద్దరూ కెరీర్ దృష్ట్యా బ్రేకప్ అయ్యారు. అయిదేళ్లకే విడిపోయారు. అయితే విడాకుల విషయాన్ని కొన్నాళ్లు దాచారు. ఆ సమయంలో చాహల్‌పై చీటింగ్ ఆరోపణలు వచ్చాయి.విడాకులు తీసుకున్న సమయంలో తనను చీటర్ అని ఆరోపించారని, కానీ తన జీవితంలో ఎవర్నీ చీట్ చేయలేదన్నాడు. తాను అలాంటి వ్యక్తిని కాదన్నాడు. తనకన్నా నమ్మకమైన వ్యక్తి మరొకరు ఉండరన్నాడు. నాతో క్లోజ్‌గా ఉన్నవాళ్ల కోసం నా గుండె నుంచి ఆలోచిస్తానన్నాడు. ఇస్తానే తప్ప, తానేమీ డిమాండ్ చేయనన్నాడు. ఎవరికీ ఏమీ తెలియనప్పుడు, వాళ్లు నిందించడం మొదలుపెట్టారని, అప్పుడు మనం ఆలోచనల్లోకి వెళ్లాల్సి వస్తుందని చాహల్ అన్నాడు.తనకు ఇద్దరు చెల్లెల్లు ఉన్నారని, వాళ్లతో కలిసి చిన్నతనం నుంచి పెరిగానని, మహిళలను ఎలా గౌరవించాలో తెలుసు అని, వాళ్లను గౌరవించే పద్ధతులను పేరెంట్స్ నేర్పించారని, నా చుట్టూ ఉన్న వ్యక్తుల నుంచి జీవిత పాఠాలు నేర్చుకున్నానని, తన పేరును మరొకరితో జోడించి రాయడం, అది కేవలం వ్యూవ్స్ కోసం మాత్రమే రాస్తారని చాహల్ తెలిపాడు.వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు రావడంతో తన మానసిక ఆరోగ్యం కొంత ఒడిదిడుకులకు లోనైందన్నారు. ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపినట్లు చెప్పాడు. డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో సూసైడ్ చేసుకోవాలన్న ఆలోచనలు ఆరోగ్యం కొంత వచ్చినట్లు వెల్లడించాడు. జీవితం మీద విరక్తి వచ్చిందని, రోజూ రెండు గంటల పాటు ఏడ్చేవాడినని, కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయేవాడినని,ఆరోగ్యం కొంత అలా 50 రోజులు జరిగిందన్నాడు. క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవాలనుకున్నానని, క్రికెట్‌లో బిజీగా ఉండడం వల్ల ఏకాగ్రత కుదరలేదన్నాడు. తనకు డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు కలిగిన సూసైడ్ ఆలోచనల్ని తన స్నేహితుడితో షేర్ చేసుకున్నట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో భయం వేసిందన్నాడు.

# ఏందయ్యా గంభీర్ బ్యాగ్‌లు మోసేందుకే ఈ

## ముగ్గురిని ఇంగ్లండ్ తీసుకెళ్లావా ఏంది



ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. జులై 31 నుంచి రెండు జట్లు లండన్‌లోని ఓవల్ మైదానంలో ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్‌లో ఒకదానికొకటి తలపడుతున్నాయి. సిరీస్‌లో రెండు మ్యాచ్‌లలో ఓడిపోయిన తర్వాత, శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు 1-2తో వెనుకబడి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ఓడిపోతే లేదా మ్యాచ్ డ్రా అయితే, ఇంగ్లాండ్ సిరీస్‌ను గెలుచుకుంటుంది. అందువల్ల, ఈ మ్యాచ్ టీమ్ ఇండియాకు “డూ ఆర్ డై”గా మారింది.ఈ మ్యాచ్‌లో గెలవడానికి పర్యాటక జట్టు తీవ్రంగా కృషి చేయాల్సి ఉంది. ఓవల్ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్‌లో నాలుగు మార్పులు జరిగాయి. కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణలకు ఈ కీలక మ్యాచ్‌లో ఆడే అవకాశం లభించింది. కానీ, జట్టులోని ముగ్గురు స్టార్ ఆటగాళ్లను మరోసారి విస్మరించారు. సిరీస్ అంతటా అవకాశం కోసం వేచి ఉన్నప్పటికీ, గౌతమ్ గంభీర్ చివరి మ్యాచ్ కోసం చివరి ఎలెవెన్‌లో చేర్చలేదు. కాబట్టి, ఈ ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..బ్యాగులు మోసేందుకే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన ముగ్గురు ఆటగాళ్లు..1. కుల్దీప్ యాదవ్: భారత జట్టు అనుభవజ్ఞుడైన స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఇంగ్లాండ్ పర్యటనలో జట్టులో కీలక పాత్ర పోషించాడు. తన వైవిధ్యమైన స్పిన్, వికెట్ తీసే సామర్థ్యంతో, అతను ఏ ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌పైనా ఒత్తిడి తెచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభిస్తుందని భావించారు.

# బ్యాటింగ్‌లో తడబడ్డ భారత్



ఇంగ్లండ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. తొలి సెషన్ నుంచే ఇబ్బందులు ఎదుర్కుంది. పిచ్‌పై ఉన్న పచ్చికతో పాటు మబ్బులు పట్టి ఉన్న వాతావరణాన్ని వినియోగించుకుంటూ ఇంగ్లిష్ పేసర్లు కట్టుదిట్టమైన బంతులేయడంతో భారత్‌కు పరుగుల రాక గగనమైంది. అట్కిన్సన్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో బంతిని తప్పుగా అంచనా వేసిన జైస్వాల్ (2) వికెట్ల ముందు దొరికిపోయాడు. మూడో స్థానంలో వచ్చిన సాయితో కలిసి రాహుల్ (14).. ఆచితూచి ఆడాడు. అయితే డ్రింక్స్ విరామం తర్వాత వోక్స్ ఓవర్లో రాహుల్.. బంతిని కట్ చేయబోయి వికెట్ల మీదకు ఆడుకోవడంతో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. ఈ క్రమంలో సాయితో జతకలిసిన గిల్(21) భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే యత్నం చేశాడు. లంచ్ విరామానికి రెండు ఓవర్ల ముందు ఓవల్‌ను వర్షం ముంచెత్తింది. కొద్దిసేపటి తర్వాత వాన ఆగినా ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండటంతో సుమారు రెండు గంటల పాటు ఆట నిలిచిపోయింది.లేని పరుగు కోసం యత్నించి..విరామం తర్వాత తిరిగి ప్రారంభమైన ఆటలో భారత్‌కు అట్కిన్సన్ మరో షాకిచ్చాడు. అతడు వేసిన 28వ ఓవర్లో రెండో బంతిని గిల్ ఫార్వర్డ్ షార్ట్ లెగ్ దిశగా ఆడాడు. నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో సాయి వద్దని వారించినా గిల్ సింగిల్ తీసేందుకు యత్నించి దాదాపు సగం క్రీజు దాకా వచ్చి మళ్లీ వెనక్కి వెళ్లబోయాడు. కానీ అప్పటికే బంతినందుకున్న అట్కిన్సన్.. నేరుగా వికెట్లను గురిచూసి కొట్టడంతో భారత సారథి నిరాశగా వెనుదిరిగాడు. గిల్ ఔటైన తర్వాత పది బంతులకే మళ్లీ వర్షం ప్రారంభమైంది. ఆదుకున్న కరుణ్‌టీ తర్వాత ఆట పున:ప్రారంభమవగా శార్దూల్ స్థానంలో జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మొదట సాయితో కలిసి ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కున్న అతడు.. వాషింగ్టన్ (19 నాటౌట్)తో అజేయమైన ఆరో వికెట్‌కు 51 పరుగులు జోడించాడు. క్రీజులో కుదురుకుని అర్ధ శతకం దిశగా సాగుతున్న సాయి.. టంగ్ 36వ ఓవర్లో కీపర్ స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత్ నాలుగో వికెట్ కోల్పోయింది. భారత్ భారీ ఆశలు పెట్టుకున్న రవీంద్ర జడేజా (9) సైతం టంగ్ ఓవర్లో సాయి మాదిరిగానే కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ధ్రువ్ జురెల్ (19) కూడా వారిబాటే పట్టాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ సెంచరీ హీరో వాషింగ్టన్, కరుణ్.. వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేసి రోజును ముగించారు

# ఆ టెస్టుల్లో కుల్దీప్‌ను ఆడించాల్సింది: గంగూలీ

లండన్: ఓవల్ టెస్ట్‌లో పేస్ వికెట్ కావడంతో.. కుల్దీప్‌ను పక్కనపెట్టడంలో తప్పులేదని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. కానీ, లార్డ్స్, మాంచెస్టర్ టెస్ట్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్‌ను టీమిండియా మిస్ చేసుకొందని చెప్పాడు. ‘బర్మింగ్‌హామ్, మాంచెస్టర్, లార్డ్స్ టెస్టుల్లో కుల్దీపను తీసుకుంటారనకున్నా. నాణ్యమైన స్పిన్నర్ లేకుండా నాలుగో రోజు, ఐదో రోజు ఆలౌట్ చేయడం కష్టమ’ని అన్నాడు





# యూపీఐలో కీలక మార్పులు నేటి నుంచి అమల్లోకి కొత్తరూల్స్




డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలకమైన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆగస్టు 1 నుంచి ఎన్‌పీసీఐ కొత్త రూల్స్ అమల్లోకి వచ్చాయి. బ్యాలెన్స్ చెక్, ఆటో పేమెంట్‌కు సంబంధించిన కొన్ని నిబంధనలు మారాయి. ఇవి వినియోగదారులతోపాటు బ్యాంకులు, వ్యాపారులను ప్రభావితం చేయనున్నాయి. ఎన్‌పీసీఐ కొత్త రూల్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాలెన్స్ చెక్ పరిమితి. .ప్రస్తుతం ఉన్నట్టు అపరిమితంగా కాకుండా ఇకపై రోజులో 50 సార్లు మాత్రమే బ్యాలెన్స్ తనిఖీ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఒకవేళ మీరు రెండు యాప్‌లను వినియోగిస్తుంటే ఈ పరిమితి వేర్వేరుగా ఉంటుంది. యూపీఐ ఆటోపే లావాదేవీలకు టైమ్ స్లాట్..యూపీఐ ఆటోపే లావాదేవీలకు ఎన్‌పీసీఐ నిర్ణీత టైమ్ స్లాట్‌లను నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్లు, ఈఎంఐలు, వినిమయ బిల్లులు లాంటి చెల్లింపులను ఇకపై పగటిపూట ర్యాండమ్‌గా కాకుండా నిర్ణీత సమయాల్లో మాత్రమే ప్రాసెస్‌కు వీలుంటుంది. అవి ఉదయం 10 గంటలకు ముందు, మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటలు, రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ అవుతాయి.ఈ మార్పు వల్ల కస్టమర్లపై ప్రత్యక్ష ప్రభావమేమీ ఉండదు. ఎందుకంటే వారి ఆటో-పేమెంట్లు యథావిధిగా పనిచేస్తాయి. కానీ, వ్యాపారులు మాత్రం తమ పేమెంట్ కలెక్షన్ షెడ్యూళ్లను నిర్దేశిత టైమ్ స్లాట్‌లకు అనుగుణంగా తిరిగి సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. యూపీఐని మరింత ఆధారపడద˘గినదిగా, ప్రత్యేకించి రద్దీ సమయాల్లో అంతరాయాలకు తావులేకుండా లావాదేవీలు సజావుగా సాగేలా తీర్చిదిద్దడం ఈ మార్పుల లక్ష్యం.లింక్డ్ ఖాతా తనిఖీలు..ఒక మొబైల్ నంబర్‌పై ఎన్ని బ్యాంకు ఖాతాలు లింక్ అయ్యాయో 25 సార్లకు మించి చూసుకోలేరు.ట్రాన్సాక్షన్ స్టేటస్.. మూడు సార్లు మాత్రమే..మీరు ఒక ట్రాన్సాక్షన్ చేసిన తర్వాత అది పూర్తి అయ్యిందా లేదా అనే విషయం తెలుసుకోవడానికి మనం స్టేటస్ చెక్ చేస్తుంటాం. అయితే, ఇచ్చిన కొత్త రూల్స్ ప్రకారం, ఒకే లావాదేవీకి ఎక్కువసార్లు చెక్ చేయడం ఇకపై కుదరదు. మీరు గరిష్ఠంగా 3 సార్లు మాత్రమే స్టేటస్ చెక్ చేసుకునే వీలు ఉంటుంది. అది కూడా 90 సెకన్ల గ్యాప్?ఇవ్వాల్సి ఉంటుంది.లబ్ధిదారుడి పేరు..మీరు ఎవరికైనా డబ్బు పంపించే ముందు చెల్లింపును స్వీకరించే వారి లేదా మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన వెంటనే, ఆ వ్యక్తికి సంబంధించిన పూర్తి పేరు (బ్యాంక్‌లో రిజిస్టర్ చేసిన విధంగా) ఇప్పుడు యాప్‌లో కనిపిస్తుంది. దీనివల్ల పొరపాట్లు తగ్గడంతోపాటు, మోసాలకూ ఆస్కారం ఉండదు.

# 5న విచారణకు రండి అనిల్ అంబానీకి ఈడీ సమన్లు




ముంబై: పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.17 వేల కోట్ల విలువైన రుణ మోసానికి సంబంధించిన కేసులో చోటా అంబానీకి ఈడీ సమన్లు జారీ చేసింది. ఆగస్టు 5న ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశించింది. గత వారం రిలయన్స్ గ్రూప్‌తో సంబంధం ఉన్న అనేక సంస్థలు, వ్యక్తుల ప్రాంగణాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. 50 కంపెనీలు, 25 మంది వ్యక్తులకు చెందిన ముంబైలోని దాదాపు 35 చోట్ల ఈడీ దాడులు జరిగాయి. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ చర్యలు చేపట్టింది.2017-19 మధ్య యస్ బ్యాంక్ నుంచి అనిల్ అంబానీ దాదాపు రూ.3 వేల కోట్ల రుణం తీసుకొని దారి మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి. గ్రూప్ కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ ఆరోపణలు. ఈ కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను కూడా విచారిస్తున్నారు. దాదాపు 50 సంస్థలు, 25 మందిపై కేసులు నమోదైనట్లు తెలిసింది.ఫ్రాడ్‌గా గుర్తించిన ఎస్బీఐకాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అనిల్ అంబానీని ఇప్పటికే ఫ్రాడ్‌గా గుర్తించిన విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని అనుబ ంధ సంస్థలు ఎస్బీఐసహా ఆయా బ్యాంకుల నుంచి మొత్తం రూ.31,580 కోట్ల రుణాన్ని తీసుకున్నట్టు తాజా ఫైలింగ్‌నుబట్టి తెలుస్తున్నది. అయితే ఈ నిధులను దుర్వినియోగపర్చినట్టు తాము గుర్తించామని ఆర్‌కామ్‌కు పంపిన లేఖలో ఎస్బీఐ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌కామ్ నడుచుకున్నట్టు పేర్కొన్న బ్యాంక్.. దీన్నో మోసపూరిత రుణంగా వర్గీకరించాలని తమ ఫ్రాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ తీర్మానించినట్టు తేల్చిచెప్పింది.ఇచ్చిన రుణంలో రూ.13,667.73 కోట్లను రుణ చెల్లింపులు, ఇతర అవసరాలకు వాడుకోవాలని.. అలాగే రూ.12,692.31 కోట్లను కనెక్టెడ్ పార్టీల చెల్లింపులకు వినియోగించాలన్నది నిబంధన. కానీ 2016లో రుణ చెల్లింపులకు రూ.6,265.85 కోట్లను, కనెక్టెడ్ పార్టీలకు రూ.5,501.56 కోట్లనే ఇచ్చారని ఎస్బీఐ చెప్తున్నది. దేనా బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.250 కోట్ల రుణం, ఐఐఎఫ్‌సీఎల్ నుంచి పొందిన రూ.248 కోట్ల రుణాలకు సంబంధించి కూడా ఇదే అవకతవకల్ని గుర్తించినట్టు సమాచారం. కాగా, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఖాతాను మోసంగా ప్రకటిస్తే.. 21 రోజుల్లోగా ఆ వివరాలను ఆర్బీఐకి నివేదించాల్సి ఉంటుంది. అంతేగాక పోలీసులు లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు ఫిర్యాదు చేయాలి.

# ఇది బాహుబలి




జూలై నెలలో పలు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు ప్రీమియం, %ాఖఎ% కార్లపై డిస్కౌంట్లను అందిస్తోన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి వోక్స్‌వ్యాగన్ టిగువాన్ %=% లైన్.. ఈ కారు ప్రస్తుతం రూ. 3 లక్షల భారీ తగ్గింపునకు దొరుకుతోంది. సరిగ్గా 90 రోజుల క్రితం మార్కెట్‌లోకి వచ్చిన ఈ కారు.. ఆ సమయంలో రూ. 49 లక్షలు(ఎక్స్-షోరూమ్) పలికింది. ఈ ప్రీమియం ఆల్-వీల్ డ్రైవ్ఇప్పుడు ప్రత్యేకమైన డిస్కౌంట్లతో రూ. 46 లక్షలకే కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రయోజనాలను నగదు, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ డిస్కౌంట్ రూపంలో పొందవచ్చు.వోక్స్‌వ్యాగన్ టిగువాన్ %=% ఇంజిన్వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్ 2.0-లీటర్ టర్బోచార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ 204 బిహెచ్‌పి, 320 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ద్వారా 4 చక్రాలకు శక్తిని అందిస్తుంది. ఈ ఆల్-వీల్ డ్రైవ్ 7.1 సెకన్లలో 0 నుంచి 100 కిమీ వేగాన్ని అందుకుంటుంది. అలాగే గరిష్టంగా 229 కిమీ వేగాన్ని కలిగి ఉంటుంది. టిగువాన్ ఆర్ లైన్ పెట్రోల్ వేరియంట్ కారు కాగా.. ఇది లీటర్‌కు 12.58 కిమీ మైలేజ్ అందిస్తుంది. అలాగే దీని పెట్రోల్ ట్యాంక్ కెపాసిటీ 60 లీటర్లుగా ఉంది

# భారీగా తగ్గిన బంగారం ధర




రూపాయి విలువ పెరుగుదలతో బంగారం విలువు భారీగా తగ్గింది. గురువారం దేశ రాజధానిలో బంగారం ధర రూ.500 తగ్గి రూ.98,020కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాములకు రూ.98,520 వద్ద ముగిసింది. దేశ రాజధానిలో గురువారం 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 10 గ్రాములకు రూ.400 తగ్గి రూ.97,800కి చేరుకుంది (అన్ని పన్నులు కలిపి). గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ.650 పెరిగి రూ.98,200 వద్ద ముగిసింది.అలా ధరలు కిలోకు రూ.2,000 తగ్గి రూ.1,12,000కి చేరుకున్నాయి (అన్ని పన్నులు కలిపి). బుధవారం కిలోకు రూ.1,14,000 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాలు, రష్యన్ ముడి చమురు కొనుగోలుకు జరిమానా విధించిన తర్వాత, ముడి చమురు ధరలు తగ్గడం, అనుమానాస్పద జోక్యం మధ్య, రూపాయి విలువ దాని ఆల్ టైమ్ కనిష్ట స్థాయి నుండి 22 పైసలు కోలుకుని డాలర్‌తో పోలిస్తే 87.58కి చేరుకుంది. ఆగస్టు 1 గడువుకు ముందు వాణిజ్య ఒప్పందం లేనందున అమెరికా భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తరువాత, బుధవారం రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 87.80 వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది.గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాలు, రష్యన్ ముడి చమురు కొనుగోలుకు జరిమానా విధించిన తర్వాత, ముడి చమురు ధరలు తగ్గడం, అనుమానాస్పద %=దీ×% జోక్యం మధ్య, రూపాయి విలువ దాని ఆల్ టైమ్ కనిష్ట స్థాయి నుండి 22 పైసలు కోలుకుని %ఖూ% డాలర్‌తో పోలిస్తే 87.58కి చేరుకుంది. ఆగస్టు 1 గడువుకు ముందు వాణిజ్య ఒప్పందం లేనందున అమెరికా భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తరువాత, బుధవారం రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 87.80 వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది.

# మోహన్ బాబుకు సుప్రీంలో భారీ ఊరట



ప్రముఖ సినిమా నటుడు, నిర్మాత, శ్రీ విద్యానికేతన్ సంస్థల వ్యవస్థాపకుడు మంచు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. 2019లో ఆయన ఎన్నికల కోడును ఉల్లంఘించారంటూ ఏపీ పోలీసులు ఆయనపై నమోదైన చేసిన కేసును సుప్రీం కోర్టు గురువారం కొట్టివేసింది. తన విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తిరుపతి-మదనపల్లె జాతీయ రహదారిపై విద్యార్థులతో పాటు మంచు కుటుంబం ధర్నాకు దిగింది. అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఆయనతో పాటు కుమారులు విష్ణు, మనోజ్, మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే 2021లో పోలీసులు చార్జిషీట్‌ను దాఖలు చేయగా దానిని కొట్టేయాలని కోరుతూ మోహన్ బాబు సుప్రీంను ఆశ్రయించగా జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం నిరాకరించింది. విచారణకు రావాలని స్పష్టం చేసింది. అయితే అదే సమయంలో తిరుపతి మెజిస్ట్రేట్ కోర్ట్‌లో విచారణకు వెళ్లకుండా మినహాయింపు ఇవ్వాలని మోహన్ బాబు తరపు న్యాయవాది సుప్రీంలో కోరగా దానికి కూడా నాడు ధర్మాసనం అంగీకరించక పోగా తప్పక విచారణకు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. కాగా ఇన్నాళ్లకు ఇప్పుడు ఆ ప్రొసీడింగ్స్ అన్నింటినీ కొట్టివేస్తున్నట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. దీంతో మోహన్‌బాబు కు భారీ ఉపశమనం అభించినట్లైంది.

# అమ్మాయి మనసు గెలిచేందుకు

నారా రోహిత్ కథానాయకుడిగా రూపొందుతున్న రొమాంటిక్ ఎంటైర్టైనర్ 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాజేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ప్లీజ్ మేమ్..' అంటూ సాగే ఈ పాటను శ్రీహర్ష ఈమని రాయగా, లియోన్ జేమ్స్ స్వరపరిచారు. అర్జున్ చాందీ, దీపక్ బ్లూ, అరవింద్ శ్రీనివాస్, సాయిశరణ్, రేష్మా శ్యామ్, హరిప్రియా, లవితా లోబో కలిసి ఈ పాటను ఆలపించారు.కథానాయిక శ్రీదేవిని ఇంప్రెస్ చేసేందుకు హీరో తన ఫ్రెండ్స్‌తో కలిసి చేసే ప్రయత్నమే ఈ పాట. విశ్వరఘు కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్. వృతి వాఘాని మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేశ్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూపలక్ష్మి, సునైనా, రఘుబాబు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ప్రదీప్ ఎం.వర్మ, నిర్మాణం: సందీప్ పిక్చర్ ప్యాలెస్.




# రేపిస్ట్‌లు, మర్డర్ చేసిన వాళ్లు సమాజంలో బతకొచ్చు కాని

సినీ నటి, సామాజిక కార్యకర్త రేణూ దేశాయ్ తరచుగా సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. పర్యావరణ పరిరక్షణ, మూగ జీవాల సంరక్షణ, హిందూ ధర్మం వంటి ఎన్నో విషయాల్లో ఆమె చురుకుగా స్పందిస్తూ ఉంటారు. పెట్ లవర్‌గా ఆమె చేసే సేవా కార్యక్రమాలకు ఇప్పటికే ఎంతో మంది అభిమానులున్నారు. తన కూతురు ఆద్య పేరుతో ఓ పెట్ షెల్టర్ హోం కూడా ప్రారంభించారు. అయితే తాజాగా రేణూ దేశాయ్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కుక్కపై జరిగిన దుర్మార్గాన్ని గుర్తు చేస్తూ తన ఆవేదనను వ్యక్తం చేశారుఒక కుక్క మనిషిని కరిచిందని, ఏ పాపం చేయని వీధి కుక్కల్ని అన్నింటిని చంపేయడం ఎంత న్యాయం? అదే సమాజంలో రేపిస్టులు, మర్డర్లు చేసినవాళ్లు మాత్రం మన చుట్టూ స్వేచ్ఛగా తిరుగుతున్నారు!" అంటూ ఆమె ప్రశ్నించారు. రేణూ పోస్ట్‌కి కొందరు సపోర్ట్ అందిస్తుండగా, మరి కొందరు మాత్రం మనుషులు, కుక్కలు ఒకటేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే రేణూ పోస్ట్ మాత్రం కొందరిని ఆలోజింపజేస్తుంది. కాగా, రేణూ దేశాయ్ గాయపడిన పశుపక్షుల చికిత్స కోసం స్వంత డబ్బుతో పాటు విరాళాలు సేకరించిన డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం . మూగ జీవాల హక్కులను గౌరవించాలని,ఆవేదనను వ్యక్తం చేశారుఒక వాటిని హింసించడం నేరమేనని ఆమె తరచూ చెబుతుంటారు.పశు పక్షాదులు కూడా ఈ భూమిపై బతకాల్సిన హక్కు ఉంది అనే సందేశాన్ని సమాజానికి చాటి చెప్పే ప్రయత్నం ఆమె చేస్తున్నది. ప్రస్తుతం రేణూ తన కూతురు ఆద్యతో కలిసి విదేశీ వెకేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో 'రైతు' అనే ప్రాజెక్ట్ పై తీవ్రంగా కృషి చేసిన, అది ఇప్పటివరకు పట్టాలెక్కలేదు. అంతేగాక 'ఆద్య' అనే వెబ్‌సిరీస్ మొదలు పెట్టగా, ఆ ప్రాజెక్ట్ మధ్యలోనే ఆగిపోయిందని సమాచారం. ప్రస్తుతం బుల్లితెర షోలలోనూ ఆమె పెద్దగా కనిపించడం లేదు. రేణూ త్వరలోనే రెండో పెళ్లి చేసుకోనున్నట్టు తెలుస్తుంది.




# యూట్యూబ్‌లోకి వచ్చేసిన ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్'




బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్‌లో ఈ సినిమా ప్రస్తుతం పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీవింగ్ అవుతుంది. కేవలం రూ.100లకే ఈ సినిమాను ఫ్యామిలీ మొత్తం కలిసి చూడవచ్చని చిత్రబృందం వెల్లడించింది.సాధారణంగా సినిమాలు థియేట్రికల్ రన్ తర్వాత నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ వంటి మేజర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో విడుదలవుతున్న విషయం తెలిసిందే. అయితే, ఆమిర్ ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టి, నేరుగా అందరికి అందుబాటులో ఉన్న ఓటీటీ వేదిక యూట్యూబ్‌లో సినిమాను విడుదల చేశాడు. అయితే ఈ వినూత్న విధానం ప్రేక్షకులకు ఎంతవరకు చేరువవుతుందో వేచి చూడాలి. ఎందుకంటే యూట్యూబ్ కూడా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అవ్వడం వలన.. పెద్ద తేడా ఏమి ఉండదని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు వచ్చిన పలు హాలీవుడ్ సినిమాలు కూడా ఇలాగే యూట్యూబ్‌లో విడుదల చేశాయని సినీ వర్గాలు అంటున్నాయి.ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో మంచి కలెక్షన్లు రాబట్టింది.

# ఏంటి కింగ్‌డమ్ 2 కూడా ఉంటుందా

## ఇందులో పెద్ద హీరో అంటూ నిర్మాత హింట్



విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ ప్రధాన పాత్రలలో గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం కింగ్‌డమ్. భారీ అంచనాల మధ్య జులై 31న విడుదల కానున్న ఈ చిత్రం జులై 31న థియేటర్స్ లో రిలీజయి సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది. కొన్నాళ్లుగా సరైన సక్సెస్ లేక ఇబ్బందులు పడ్డ విజయ్ దేవరకొండకి ఈ చిత్రం కొంత ఉపశమనం కలిగించింది. ఇప్పుడు కింగ్డమ్ ఊహించని ఓపెనింగ్స్‌తో థియేటర్లలో రచ్చ చేస్తుంది. విడుదలైన తొలి రోజే సినిమా మంచి వసూళ్లు సాధించడంతో టీమ్ ఆనందోత్సాహాలతో వెంటనే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ప్రేక్షకులతో తమ సంతోషాన్ని పంచుకుంది. ఈ కార్యక్రమంలో నిర్మాత నాగవంశీ, హీరో విజయ్ దేవరకొండ, సత్యదేవ్, వెంకటేష్ పాల్గొన్నారు.తెలంగాణలో భారీ ఫాలోయింగ్ ఉన్న విజయ్ దేవరకొండ ఈసారి సీడెడ్‌లో సూపర్ ఫాంలో కనిపించాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదటి రోజే సుమారు 50 శాతం రికవరీ సాధించిందని, ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వచ్చిందని వివరించారు. గురువారం విడుదలైన సినిమా ఫలితంపై కొంత టెన్షన్‌గా ఉన్న విజయ్ దేవరకొండ, "ప్రొడ్యూసర్ నన్ను నమ్మాడు. ఆ నమ్మకాన్ని చూసి మాటలు రావడం లేదు" అంటూ తన భావోద్వేగాన్ని వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా "కింగ్డమ్ 2" గురించి కూడా క్లూస్ ఇచ్చారు. త్వరలోనే సీక్వెల్ ఉంటుందని, అయితే అది విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఉన్న కమిట్‌మెంట్స్ పూర్తైన తరువాతే ప్లాన్ చేస్తామని చెప్పారు. మొదటి పార్ట్ క్లైమాక్స్‌లో చూపించిన సేతు అనే పాత్రను ఓ స్టార్ హీరో చేయనున్నారని, ఆ విషయంలో పెద్ద సర్ప్రైజ్ ఉందని నాగవంశీ తెలిపారు. మొదటి భాగంలో తక్కువ ప్రాధాన్యం కలిగిన భాగ్యశ్రీ బోర్సే పాత్రకు సీక్వెల్‌లో ఎక్కువ స్కోప్ ఉండబోతుందని చెప్పారు. ఈ కామెంట్స్‌తో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పటికే ఆ హీరో ఎవరనే దానిపై చర్చలు కూడా మొదలయ్యాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో ఒక పీరియాడిక్ డ్రామా చేస్తున్నాడు. ఆ సినిమాలో పాత్ర కోసమే ఆయన ప్రత్యేకంగా మీసం పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతుండగా, సమాంతరంగా దిల్ రాజు నిర్మించే "రౌడీ జనార్ధన్" అనే మరో సినిమా కూడా మొదలవుతుంది. దీనికి "రాజావారు రాణిగారు" కోలా దర్శకత్వం వహించనున్నాడు.

# నా కూతురికి మెంటల్ డిజార్డర్



టాలీవుడ్ నటి కల్పిక గణేష్ ఇటీవల వరుస వివాదాలతో వార్తలలో నిలుస్తున్న విషయం తెలిసిందే. 'జులాయి', 'సీతమ్మ వాకిట్లో సిరి మల్లె చెట్టు', 'యశోద', 'హిట్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇటీవల తరచూ వివాదాస్పద ఘటనలతో హాట్ టాపిక్ అవుతుంది. గతంలో హైదరాబాద్‌లోని ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తనపై పెద్ద హంగామా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడ పబ్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు, పోలీసుల ఎదుటే బూతులు తిడుతూ రెచ్చిపోయిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ ఘటనపై పోలీసులు ఆమెపై కేసు కూడా నమోదు చేశారు.రీసెంట్ గా, నగర శివారులోని ఓ రిసార్ట్‌లో కూడా కల్పిక నానా హంగామా సృష్టించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించి, వారిపై బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది. ఎందుకు ఆమె ఇలా ప్రవర్తించిందో అర్థంకాక, అక్కడున్నవారు ఆశ్చర్యపోయారు. సిగరెట్ అడిగితే పట్టించుకోలేదని, ప్రశాంతత కోసం అక్కడికి వెళ్లినా ప్రశాంతత దక్కలేదని ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు షేర్ చేస్తూ గట్టిగా స్పందించింది. అయితే నెటిజన్లు ఆమె ప్రవర్తనపై తీవ్రంగా స్పందించారు. "నీకు మానసిక వైద్యం అవసరం" అంటూ కామెంట్లు చేశారు. ఇదే తరుణంలో కల్పిక గణేష్ తండ్రి సంఘవార్ గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.తన కుమార్తె మానసిక సమస్యతో బాధపడుతోందని, గతంలో రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించినా అక్కడ ఉండకుండా తిరిగి వచ్చిందని ఫిర్యాదులో తెలిపారు. ఆమె ఇప్పుడు కుటుంబానికి, సమాజానికి హానికరంగా మారిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, కల్పిక గత రెండు సంవత్సరాలుగా మెడిసిన్ తీసుకోవడం మానేయడంతో డిప్రెషన్‌కి లోనైందని, ఇంట్లో తరచూ గొడవలు సృష్టిస్తున్నదని ఆయన తెలిపారు. ఆమెను మళ్లీ రిహాబిలిటేషన్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదుతో కల్పిక పరిస్థితిపై నెటిజన్లలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఆమె ప్రవర్తన చూస్తే మానసిక స్థితి క్షీణించినట్టు కనిపిస్తోందని, తక్షణమే వైద్య సహాయం అవసరమని వారు సూచిస్తున్నారు.

# బిగ్ బాస్ కొత్త సీజన్‌కి టైం ఫిక్స్ ప్రోమోతో క్లారిటీ ఇచ్చేసారుగా




బుల్లితెర ప్రేక్షకుల అభిమాన షో బిగ్‌బాస్ మరోసారి తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. తెలుగు సహా హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ పాపులర్ రియాలిటీ షో త్వరలోనే కొత్త సీజన్‌తో ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా భాషలకి సంబంధించిన ప్రోమోలు, గ్లింప్స్ విడుదల కాగా, పార్టిసిపెంట్ పేర్లు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ నేపథ్యంలో బిగ్‌బాస్ హిందీ సీజన్ 19 ప్రీమియర్‌కు తేదీ లాక్ అయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ జియో హాట్‌స్టార్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే 18 సీజన్లు విజయవంతంగా పూర్తిచేసిన బిగ్‌బాస్ హిందీ వెర్షన్‌కు మంచి క్రేజ్ ఉంది. 19వ సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈసారి కూడా షోను బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హోస్ట్ చేయనున్నారు. తాజాగా విడుదలైన ప్రోమోలో సల్మాన్ ఖాన్ ఒక రాజకీయ నాయకుడి గెటప్‌లో కనిపిస్తూ, "ఈసారి ఇది హౌస్‌మేట్స్ ప్రభుత్వం" అంటూ కొత్త థీమ్‌కి హింట్ ఇచ్చారు. ఈ ప్రోమోతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. బిగ్‌బాస్ 19 ఈసారి ఆగస్టు 24న గ్రాండ్ ప్రీమియర్‌తో ప్రారంభం కానుంది. గత సీజన్లతో పోలిస్తే ఈసారి ఓ పెద్ద ప్రయోగం చేయబోతున్నారు. గత ఏడాది షోని మూడున్నర నెలలు నడిపించగా, ఈసారి మాత్రం మొత్తం ఐదున్నర నెలల పాటు షో సాగనుందని సమాచారం.వివిధ రంగాల ప్రముఖులు బిగ్ బాస్ హౌస్‌లో ఎంటర్ అయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో హౌస్‌మేట్స్ ఎవరవుతారన్న ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. బిగ్‌బాస్ 19 షో జియో హాట్‌స్టార్‌లో డిజిటల్‌గా, కలర్స్ ఛానెల్ ద్వారా టీవీలో ప్రసారం కానుంది. ఈ సారి షోలో వచ్చే ట్విస్టులు, టాస్కులు, డ్రామా ఎలా ఉంటాయో తెలుసుకోవడానికి ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో తెలుగు బిగ్ బాస్ మొదలు కానుంది. ఈ షోకి నాగార్జున హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్‌లో సామాన్యులకి కూడా చాన్స్ ఇస్తుండడంతో షోపై ఆసక్తి నెలకొంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com